31 YEARS ANNIVERSARY

www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 32 సంచిక : 3 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | Tuesday, April, 21, 2026 | పేజీలు : 12+8 వెల : రూ. 4.00

### 14 సార్లు బీఫామ్ ఇస్తే

# మోసం చేసి వెళ్లారు



## జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ నాకు తెలుసు : సీఎం

**పాపాల భైరవుడు అధికారంలోకి రావాలని జీవన్ రెడ్డి అంటున్నారని ఆగ్రహం..**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం రేవంత్...**

జయశంకర్ భూపాలపల్లి,ఏప్రిల్,20: జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ తనకు తెలుసని తెలంగాణ ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో రైతు ఉత్సవాల పేరుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సభా వేదిక నుంచి ఆయన రైతు భరోసా రెండో విడత నిధులు విడుదల చేశారు. అనంతరం మా ట్లాడుతూ, "ప్రజా పాలన పోవాలి, పాపాల భైరవుడు అధికారంలోకి రావాలి" అని ఒక పెద్దమనిషి అంటున్నా రని,ఫామ్ హౌస్‌లో పడుకునే పాపాల భైరవుడు మళ్లీ ఎందు కు రావాలని ప్రశ్నించారు. లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు జెండా మోస్తే అధికారంలోకి వచ్చామని, మరి పాపాల భైరవుడు అధికారంలోకి ఎందుకు రావాలో పార్టీ మారుతున్న పెద్ద మనిషి చెప్పాలని అన్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా పార్టీలో ఉండి, తన కుటు ంబానికి ఎన్నో పదవులు తీసుకున్నారని జీవన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 14సార్లు బీఫామ్ ఇస్తే ఇప్పుడు మోసం చేసి వెళ్లిపోయారని విమర్శించారు. ఓడిపో యినప్పటికీ ఎన్నోసార్లు పదవులు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఆయనను గౌరవించిందని అన్నారు. ఏడాది పాటు పద వి లేకపోయేసరికి జీవన్ రెడ్డి కార్యకర్తల గుండె లమీద తన్ని శత్రువు పంచన చేరారని మండిపడ్డారు. ఈ ప్రజాప్రభుత్వం పోవాలని జీవన్ రెడ్డి ఎందుకు పిలుపునిస్తున్నారో చెప్పాలని నిలదీశారు.

### ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునేలా

## దక్షిణ కొరియాతో భాగస్వామ్యం: మోదీ

- మూడు రోజుల భారత పర్యటనకు వచ్చిన దక్షిణ కొరియా అధ్యక్షుడు
- ఇరుదేశాల సంబందాలు బలోపేతం అయ్యే దిశగా పలు ఒప్పందాలు
- ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా భాగస్వామ్యం



న్యూఢిల్లీ,ఏప్రిల్,20: ప్రతి రంగంలోనూ అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటనలో భాగంగా భారతదేశానికి వచ్చారు. ఇరుదేశాల సంబంధాలు బలోపేతం అయ్యే దిశగా ప్రధాని మోదీ, లీ జే మ్యూంగ్ సమక్షంలో పలు అవగాహన ఒప్పందాలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, చిప్స్ నుంచి షిప్స్ వరకు, టాలెంట్ నుంచి సాంకేతిక వరకు, ఎంటర్ టైన్మెంట్ నుంచి ఎనర్జీ వరకు ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపారు. వాణిజ్య ఒప్పందాల విలువ 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు చేర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు.

### చిన్నారిని పీక్కుతిన్న..

# వీధికుక్కలు..

**పెద్దపల్లి జిల్లాలో దారుణం...**

**ఇంటి ముందు ఆడుకుంటుండగా మూడేళ్ల బాలికపై వీధి కుక్కల దాడి పొలాల్లోకి లాక్కెళ్లి పీక్కుతిన్న కుక్కలు**



పెద్దపల్లి,ఏప్రిల్,20: తెలంగాణ రాష్ట్రం, పెద్దపల్లి జిల్లాలో దారుణం జరిగింది. జిల్లాలోని సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో వీధికుక్కల దాడిలో మూడేళ్ల చిన్నారి మృతి చెందింది. దివ్యా బెహ్రా అనే బాలిక తమ ఇంటి ముందు వీధిలో ఆడుకుంటోంది. ఈ సమయంలో బాలికపై కుక్కలు దాడి చేశాయి. కుక్కలు బాలికను నోట కరుచుకుని పొలాల్లోకి తీసుకువెళ్లాయి. ఈ క్రమంలో కుక్కలు పీక్కుతినడంతో తీవ్రగాయాలతో చిన్నారి మృతి చెందింది. చిన్నారి తల్లిదండ్రులు ఒడిశా నుంచి వచ్చి ఇటుకబట్టీల్లో పని చేస్తున్నారు. తమ ప్రాంతంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

# కారెఎక్కిన జీవన్ రెడ్డి

జగిత్యాల,ఏప్రిల్,20: జగిత్యాల మాజీ శాసనసభ్యుడు జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీస్టేడియంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుమారు 40 మంది తన ముఖ్య అనుచరులతో కలిసి ఆయన 'కారు' ఎక్కారు. ఈ సభకు జగిత్యాల నుంచే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు.



ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ అసలు గతంలో ఇచ్చిన వాటిని కూడా ఇవ్వడం లేదని మండిప డ్డారు. కేసీఆర్ ఈరోజు జగిత్యాలకు వస్తున్నారని తెలిసి, నిన్నటి వరకు నిద్రపోయిన రేవంత్ రెడ్డి ఈరోజు మేడిగడ్డకు వచ్చారని విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ నిర్మాణ దశలో కుంగిపోతే 8 మంది కార్మికుల శవాలను కూడా వెలికి తీయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

- బీఆర్ఎస్ పార్టీలో చేరిన జీవన్ రెడ్డి...
- కండువా కప్పి ఆహ్వానించిన కేసీఆర్...
- జగిత్యాల బహిరంగ సభలో కారు ఎక్కిన జీవన్ రెడ్డి
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని విమర్శ
- కేసీఆర్ వస్తున్నారనే మేడిగడ్డకు రేవంత్ రెడ్డి వచ్చారని ఆగ్రహం...

## మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన పిల్లర్ ను పరిశీలించిన రేవంత్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన, ప్రస్తుతం వివాదాస్పదంగా మారిన మేడిగడ్డ బ్యారేజీని మంత్రుల బృందంతో కలిసి స్వయంగా పరిశీలించారు. కుంగిపోయిన 7వ నంబర్ పిల్లర్‌తో పాటు పగుళ్లు ఇచ్చిన ఇతర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించిన సీఎం, తాజా పరిస్థితులపై ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం రాకముందే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం యుద్ధప్రాతిపాదికన మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ వైఫల్యాల వల్లే ప్రాజెక్టుకు ఈ దుస్థితి పట్టిందని పరోక్షంగా సంకేతాలిస్తూనే, నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఈ పర్యటనలో ఆయన వెంట ఉన్నారు.

# కేసీఆర్ సభకు హరీశ రావు గైర్హాజరు..!

### ఈ కీలక సభకు దూరంగా హరీశ్ రావు.. హుటాహుటిన ఢిల్లీకి..



న్యూఢిల్లీ, ఏప్రిల్,20: చాలా రోజుల విరామం తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మళ్లీ ప్రజల్లోకి వస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత తొలిసారిగా ఆయన జగిత్యాలలో నిర్వహించనున్న 'బీఆర్ఎస్ ఆశీర్వాద సభ'లో పాల్గొని ప్రసంగించనున్నారు. ఇందుకోసం సాయంత్రం ఎర్రవల్లి ఫాంహౌస్ నుంచి ఆయన బయలుదేరనున్నారు. అయితే, పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఈ సభకు కీలక నేత, మాజీ మంత్రి హరీశ్ రావు గైర్హాజరు కావడం ఇప్పుడు తెలంగాణ రాజకీయా ల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీ ముఖ్య నేతలంతా జగిత్యాల సభ ఏర్పాట్లలో నిమగ్నమై ఉండగా, హరీశ్ రావు మాత్రం పార్టీ నేతలు బి. వినోద్ కుమార్, వద్దిరాజు రవిచంద్రతో కలిసి హుటాహుటిన ఢిల్లీకి పయనమయ్యారు. కేసీఆర్ సభ జరుగుతున్న రోజే ఈ కీలక నేతలు ఢిల్లీకి వెళ్లడం వెనుక బలమైన కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా రెండు కీలకమైన న్యాయప రమైన అంశాలపై సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో చర్చించేందుకే ఈ పర్యటన చేపట్టినట్లు పార్టీ వర్గాల సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

## హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారంలో ఉంది: తుమ్మల



హైదరాబాద్,ఏప్రిల్,20: బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్ రావుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిప్పులు చెరిగారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నేతలు వ్యవస్థలను దోచుకుని రాష్ట్రాన్ని రావణకాష్ఠంగా మార్చారని ఆరోపించారు. హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారంలో ఉందని, అందుకే ఏం చేయాలో దిక్కుతోచక పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. "హరీశ్ రావు ప్రస్తుతం మానసిక వేదనతో బాధపడుతున్నారు. గతంలో ఆయనకు జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాల వల్లే ఆయన స్థితి ఇలా తయారైంది" అంటూ తుమ్మల వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడం హరీశ్ రావుకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు.

### తరుగు పేరుతో రైతులను దోచుకుంటే

# సహించేది లేదు: కౌశిక్ రెడ్డి



హుజురాబాద్ : వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధికారులను, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హుజురాబాద్ మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆయన, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మండిపడ్డారు. ముఖ్యంగా 'తరుగు' పేరుతో క్వింటాల్‌కు కిలోల చొప్పున కోతలు విధిస్తూ రైతులను నష్టపరుస్తున్నారని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# రెండు అఫిడవిట్‌లలో రూ.100 కోట్లకు పైగా తేడా..!

## హీరో విజయ్‌కి హైకోర్టు నోటీసులు



తిరుచ్చి: 2026 తమిళనాడు శాసనసభ ఎన్నికల కోసం తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ ప్రకటించిన ఆస్తులలో అవకతవకలు ఉన్నాయని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన మద్రాస్ హైకోర్టు ఆయనకు నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఏ. ధర్మాధికారి, జస్టిస్ జి. అరుల్ మురుగన్‌లతో కూడిన ధర్మాసనం, విజయ్‌కు, ఆదాయపు పన్ను డైరెక్టర్ జనరల్, భారత ఎన్నికల సంఘం, పెరంబూర్ మరియు తిరుచిరాపల్లి (తూర్పు) నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు నోటీసులు జారీ చేసింది. విజయ్ తిరుచ్చి, పెరంబూర్ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్నారు. విజయ్ రెండు నియోజకవర్గాల్లో సమర్పించిన అఫిడవిట్‌లలో తేడాలు ఉన్నాయంటూ చెన్నైకి చెందిన విఘ్నేష్ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పెరంబూర్‌లో సమర్పించిన అఫిడవిట్‌లో ఆస్తుల వివరాలను రూ.115 కోట్లుగా, తిరుచ్చిలో సమర్పించిన అఫిడవిట్‌లో రూ.220 కోట్లుగా పేర్కొన్నారని పేర్కొన్నారు.

# మహాత్మ బసవేశ్వర జయంతి ఘనంగా నిర్వహణ

**- DOC, కామారెడ్డి**

**- బీసీ సంక్షేమ శాఖ. ఆధ్వర్యంలో మహాత్మ బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు.**



కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి ఏప్రిల్ 20: ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు శ్విక్టర్ మరియు శ్రీ మధు మోహన్ మహాత్మ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, మహాత్మ బసవేశ్వరుడు (1134--1196) 12వ శతాబ్దానికి చెందిన గొప్ప భారతీయ తత్వవేత్త, సంఘ సంస్కర్త, కవి మరియు లింగాయత్ ధర్మ స్థాపకుడు అని పేర్కొన్నారు. కులవ్యవస్థ, లింగ వివక్షత మరియు మూఢనమ్మకాలపై పోరాడి, 'అనుభవ మంటపం' ద్వారా సమానత్వం, సత్యం మరియు శ్రమ గౌరవాన్ని ప్రచారం చేసిన మహనీయుడు అని వివరించారు. 'కాయక? కైలాస' (కష్టపడి పనిచేయడమే కైలాసం) అనే సందేశంతో శారీరక శ్రమకు, నిజాయితీకి ప్రాధాన్యత ఇచ్చిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అలాగే బహుజన సంఘాల నాయకులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ , బి.సి. అభివృద్ధి అధికారి శ్రీ జయరాజ్ సహాయ అభివృద్ధి అధికారి శ్రీ చక్రధర్ బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, బి.సి. నాయకులు నాగరాజు, లింగాయత్ సమాజ ప్రతినిధులు కపిల ప్రభాకర్ గారు మరియు ఇతర నాయకులు అశ్వక్, నరేష్,శాంతయ్య, స్వప్న, పవన్ తదితరులు, జిల్లా.

# సమానత్వాన్ని బోధించిన అభ్యుదయవాది

## మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతి



వనపర్తి ఫోటోగ్రాఫర్ ఏప్రిల్ 20( ప్రజా దర్బార్) సమాజంలో మూఢనమ్మకాలు ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడిన మహనీయుడు మహాత్మా బసవేశ్వర అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొనియాడారు. సోమవారం మహాత్మా బసవేశ్వర 893వ జయంతి వేడుకలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ బసవేశ్వర చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి మహాత్మా బసవేశ్వర కాపాడారని అన్నారు. సమాజంలో కుల, వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. లింగవివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడని అన్నారు. లింగాయత ధర్మం స్థాపించి చిరుప్రాయంలోనే శివపురాణం గాధలను అవగతం చేసుకున్న మహనీయుడని కొనియాడారు. సమానత్వాన్ని బోధించిన అభ్యుదయ వాది మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతిని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలోజడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, డివైస్వో సుధీర్ రెడ్డి, లింగాయతుల సంఘం నాయకులు, వీరశైవ మహాసభ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతిగృహాలు పాఠశాలల్లో నిర్దేశించిన ప్రత్యేక కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలి.





**- జిల్లా కలెక్టర్**

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20( ప్రజా దర్బార్): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా నేటి నుంచి 26వ తేదీ వరకు అన్ని సంక్షేమ వసతిగృహాలు పాఠశాలల్లో నిర్దేశించిన ప్రత్యేక కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాలపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అధికారులందరూ తమ కేటాయించిన ప్రభుత్వ వసతి గృహాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలకు సందర్శించి ఆయా పాఠశాలల్లో కిచెన్ పరిశుభ్రత, ఇతర సానిటేషన్ కార్యక్రమాలు చేపట్టే విధంగాచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలల్లో మెస్ కమిటీలు యాక్టివ్ గా ఉన్నాయా లేదా తనిఖీ చేయాలన్నారు. స్టాక్ రిజిస్టర్ లలో మెస్ కమిటీ విద్యార్థులు సంతకాలు చేస్తున్నారా లేదా తనిఖీ చేయాలని సూచించారు. అదేవిధంగా కిచెన్, మెస్ పరిశుభ్రత తో పాటు వంట సామాగ్రి ఎక్స్పైరీ డేట్ ను కూడా తనిఖీ చేయా లని సూచించారు. సూపర్వైజర్ రుచి చూసిన తర్వాతే విద్యార్థుల కు భోజనం వడ్డిస్తున్నారా లేదా అనే అంశాన్ని కూడా తనిఖీ చేయాల న్నారు. ఇక సంక్షేమ వసతి గృహాలు పాఠశాలలకు సంబంధించి ఏమైనా మరమ్మతులు అవసరం ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పంపించిన గూగుల్ ఫామ్ లో నమోదు చేయాలని సూచించారు. వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు విద్యార్థులకు టాలెంట్ ఫెస్టివల్ పేరుతో క్విజ్, డిబేట్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

మూడో రోజున అన్ని సంక్షేమ వసతి గృహాలు, విద్యాసంస్థల్లో ఏమైనా మరమ్మ తులు చేయాల్సి ఉంటే వాటిని పూర్తిచేయాలని ఆదేశించారు. నాలుగో రోజున విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించి ప్రభుత్వం విద్యార్థుల కోసం అమలు చేస్తున్న సౌకర్యాలపై వివరించాలని తెలిపారు. తదుపరి రోజుల్లో విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, సమ్మర్ క్యాంప్స్, బడిబాట కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఎండాకాలంలో వేడి నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ను కలెక్టర్, ఇతర జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ స్కీంకు సంబంధించిన పోస్టర్ను కూడా ఈ సందర్భంగా కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, జడ్పీ సీఈవో యాదయ్య, హౌసింగ్ పీడీ విఠోబా, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు తక్షణ పరిష్కారం ఇవ్వాలి: కలెక్టర్ మను చౌదరి



మేడ్చల్ జిల్లా,కలెక్టరేట్,ఏప్రిల్20 (ప్రజాదర్బార్): ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, జాప్యం లేకుండా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి మొత్తం 103 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజలు ఎంతో వ్యయప్రయాసలతో తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అలాగే, తిరస్కరించాల్సిన దరఖాస్తుల విషయంలో స్పష్టమైన కారణాలను అర్జీదారులకు వివరంగా తెలియజేయాలని ఆదేశించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యలను ఆన్‌లైన్‌లో వెంట వెంటనే నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సూర్య.. ప్రతాపం...

**- నగరంలో 43 డిగ్రీల ఎండ...!**

**- రోహిణి కార్తె రాకముందే రోకళ్ళు పగులుతున్నాయా...?**

**- జాగ్రత్త పడకపోతే అంతే సంగతులు...!**



ఉప్పల్,ఏప్రిల్ 20 (ప్రజా దర్బార్): తెలంగాణలో ఎండలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. రాష్ట్రంలో అక్కడక్కడ 45 డిగ్రీల పైనే ఉష్ణోగ్రత నమోదవుతుంది. సూర్య భగవానుడి ప్రతాపంతో మానవుడి మాడ దగధగమంటుంది. నగరంలోనీ ఉప్పల్ పరిసరాలలో 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఇదే ఈ సంవత్సరంలో అత్యధిక ఉష్ణోగ్రత. ఉదయం నుండే సూర్యుడి భగభగతో జనాలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. రోహిణి కార్తె రాకముందే రోకళ్ళు పగిలే ఎండతో జీవుల ప్రాణాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. పక్షులు, జంతువులు, మానవులు దప్పికతో, ఎండ వేడితో అలమటిస్తున్నారు.

జాగ్రత్తలు తప్పనిసరి అంటున్న అధికారులు, వైద్యులు...

రానున్న రోజులలో ఎండ తీవ్రత మరింత ఎక్కువయ్యే అవకాశాలు ఉన్నాయని, వడగాలుల తీవ్రత పెరిగే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. అత్యవసరం అయితే తప్ప ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకపోవడమే మంచిదని, ఒకవేళ తప్పని పరిస్థితుల్లో వెళ్ళవలసి వస్తే టోపీ లేదా రుమాలు వంటి గుడ్డను తలకు ధరించి వెళ్లాలని సూచిస్తున్నారు. వడదెబ్బకు గురికాకుండా ఉండాలంటే పలు జాగ్రత్తల తో పాటు తప్పనిసరిగా రోజుకు 5 నుంచి 6 లీటర్ల నీళ్లతో పాటు మజ్జిగ, నిమ్మరసం తాగాలని,పిల్లలు,వృద్ధులు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. తీవ్రమైన తలనొప్పి, వాంతులు, విరేచనాల లాంటి లక్షణాలు కనిపిస్తే వడదెబ్బకు గురైనట్టేనని భావించి దగ్గర్లోని ఆసుపత్రిని కానీ వైద్యుడిని కానీ సంప్రదించాలని సూచిస్తున్నారు.

# బిల్లుల వ్యవహారంలో అప్రమత్తంగా ఉండాలి

**-జైనూర్ ఎంపీడీవో సుధాకర్ రెడ్డి**



జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్ ఏప్రిల్ 20: గ్రామపంచాయతీ నిధుల వినియోగం, నిధుల డ్రా ప్రక్రియలో బిల్లుల విషయంలో సర్పంచులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆసిఫాబాద్ డీఎల్పీఓ ఉమేర్ హుస్సేన్, జైనూర్ ఎంపీడీవో సుధాకర్ రెడ్డి సూచించారు. సోమవారం జైనూర్ ఎంపీడీవో కార్యాలయంలో జైనూర్, సిర్పూర్ (యు), లింగాపూర్ మండలాలకు చెందిన అధికారులు, సర్పంచులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామపంచాయతీల ఆర్థిక నిధుల నుంచి చేసే ప్రతి ఖర్చుకు జీఎస్టీ బిల్లులు, ఒరిజినల్ రసీదులు తప్పని సరిగా సమర్పించాలని తెలిపారు. మోటార్లు, విద్యుత్ బల్బులు తదితర కొనుగోళ్లకు సంబంధించి సరైన పత్రాలు లేకపోతే నిధుల మంజూరు కష్టమవుతుందని హెచ్చరించారు. గతంలో పంపించిన బిల్లుల్లో లోపాలు ఉన్నాయని, వాటిని సరిదిద్ది పూర్తి స్థాయి డాక్యుమెంట్లు సమర్పించాలని సూచించారు. నిధుల వినియోగంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని నిబంధనలు పాటించాలని అవగాహన కల్పించారు. సర్పంచులు తమ బాధ్యతలను గుర్తుంచుకుని నిధుల డ్రా విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీవో భుఖ్యా శశికుమార్, సిర్పూర్ (యు), లింగాపూర్ మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, మూడు మండలాల సర్పంచులు పాల్గొన్నారు.

# జెప్టోపై మరోమారు ప్రజావాణిలో ఫిర్యాదు

**- బిల్డర్ తో పాటు జెప్టోపై చర్యలకు డిమాండ్**



మేడిపల్లి,ఏప్రిల్ 20(ప్రజా దర్బార్) : మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ డివిజన్ శంకర్‌నగర్ బండి గార్డెన్స్ రోడ్డులో జెప్టో కార్యకలాపాలపై కాలనీవాసులు మరోసారి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. గతంలో ఉప్పల్ జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటరెడ్డి,శేషగిరిరావు,సురేందర్ రెడ్డి, అనిల్, కృష్ణ, ఆకేష్, కరుణాకర్, మహేష్ తదితరులు డిప్యూటీ కమిషనర్ శైలజను కలిసి సమస్యలను వివరించారు. అనుమతి లేని నిర్మాణంలో ఉన్న భవనాన్ని జెప్టోకు అద్దెకిచ్చి,సరైన పార్కింగ్ సౌకర్యం లేకుండా డెలివరీ వాహనాలను కాలనీ రోడ్లపైనే నిలిపివేస్తుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని తెలిపారు. రాత్రివేళల్లో వాహనాల రద్దీతో నిద్రాభంగం కలుగుతోందని,కొంతమంది వ్యక్తులు మద్యం సేవించడం,గంజాయి వినియోగించడం వంటి అసాంఘిక కార్యకలాపా లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితులతో కాలనీలో భయాందోళన వాతావరణం నెలకొన్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భవన యజమాని చింతల ఉపేందర్ రెడ్డి,జెప్టో యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. సమస్యను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.


# లక్ష్మీ స్టీల్స్ వాసుకు డాక్టరేట్

**సామాజిక సేవకు దక్కిన గౌరవం**



మణుగూరు ఏప్రిల్ 20 (ప్రజా దర్బార్) : మణుగూరు లక్ష్మీ స్టీల్స్ అధినేత వందనపు వాసును గౌరవ డాక్టరేట్ వరించింది. ప్రముఖ పారిశ్రామికవేత్తగా, సామాజికవేత్తగా లక్ష్మీ స్టీల్స్ వాసు రోటరీ క్లబ్ మాజీ అసిస్టెంట్ గవర్నర్ గా అనేక సేవా కార్యక్రమాల ద్వారా గుర్తింపు పొంది అనేక అవార్డులను కైవసం చేసుకున్నారు. ఆయన చేసిన సేవలకు గాను మేరీల్యాండ్ స్టేట్ యూనివర్సిటీ ఆయనకు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేశారు. ఈ అవార్డును ఆదివారం న్యూఢిల్లీలోని ఇందిరాపురం హాబిటేట్ సెంటర్‌లో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి స్నాతకోత్సవంలో వందనపు వాసుకి గౌరవ డాక్టరేట్‌తో పాటు గోల్డ్ మెడల్ ను కూడా అందజేశారు. వ్యాపార నిర్వహణ, మరియు సామాజిక సేవ రంగాల్లో ఆయన చేసిన విశిష్ట కృషిని గుర్తించి మేరీల్యాండ్ స్టేట్ యూనివర్సిటీ డాక్టరల్ మానిటరింగ్ బోర్డు ఈ పురస్కారాన్ని ప్రకటించింది. లక్ష్మీ స్టీల్స్ వాసుకు డాక్టరేట్ రావడం పట్ల మణుగూరుకు చెందిన పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ సోమవారం కలెక్టటేట్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో అర్జీదారుల నుండి 141 దరఖాస్తులు స్వీకరించారు.



కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి ఏప్రిల్ 20: వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించిన ఆయన, సంబంధిత శాఖాధికారులతో వాటిని పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం



పెంచికల్ పేట్, ఏప్రిల్ 20, ప్రజాదర్బార్ :మండలంలోని దరోగపల్లి గ్రామ పంచాయతీ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బొట్టుపెల్లి కృష్ణవేణి-హరీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, దరోగపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, రాజన్న, పాఠశాల చైర్మన్ పద్మ-వెంకన్న, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనగణన-2027' శిక్షణ కార్యక్రమం



ఐజ (ప్రజా దర్బార్): భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించనున్న సెన్సస్-2027 (జనగణన) ప్రక్రియలో భాగంగా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో శిక్షణ కార్యక్రమాలను జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హై స్కూల్ ఎం. ఎస్ స్వామి నాథన్ డిజిటల్ రూమ్ నందు ఫేస్-1,లో హౌస్‌లిస్టింగ్ మరియు హౌసింగ్ సెన్సస్ పై ఎన్యూమరేటర్లు మరియు సూపర్‌వైజర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. అయిజ మున్సిపాలిటీ కమిషనర్ సైదులు మరియు ఫీల్డ్ ట్రైనర్ ఎం కళిముల , మల్లికార్జున్ ల ఛార్జ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో జనగణన కీలక పాత్ర పోషిస్తుందని, సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని సూచించారు. మొదటి విడత గృహాల జాబితా మరియు గృహ గణన ప్రక్రియ. నినాదం: "జనగణనతో ప్రజా సంక్షేమం" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు ,మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## మహాత్మా బసవ జయంతి వేడుకల్లో పాల్గొన్న అల్వాల రాజశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు



మల్దకల్ ఏప్రిల్ 20 (ప్రజా దర్బార్ ): జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన బసవ జయంతి వేడుకల్లో పాల్గొని పూలమాల వేసి శుభాకాంక్షలు తెలియ చేసా రు.పనే దైవం అని బసవేశరుడు చెప్పారు. ఈయన సేవలు మురుపు రానివి అని చెప్పడం జరిగింది. అలాగే శివుడు ఒక్కడే, అన్ని కులమతాలు ఒక్కటే అన్న నినా దం చెప్పింది బసవేశ్వరుడే ఈ కార్యక్రమం లో పంచా యతీ కార్యదర్శి వేణుగోపాల్,వీర శైవ లింగాయితులు పరమేశ్వరయ్యా, పంపయ్య, రాజశేఖర్, రమేష్, నాగ శివుడు, జగదీశ్, చంద్రన్న, నగేష్, విశ్వనాథ్,మునింద్ర, వీరేష్, వెంకటే శ్వర్లు,గ్రామస్తులు శివన్న, నర్సింహా, అం జి, ప్రభాకర్, తదితరులు పాల్గొ న్నారు.

## అయిజ తహసిల్దార్ కార్యాలయంలో శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి



అయిజ, ఏప్రిల్ 20 (ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయిజ మండల తహసిల్దార్ ఎన్. జ్యోతి, వ్యవసాయాధికారి జనార్ధన్ పాల్గొని బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జ్యోతి మాట్లాడుతూ, 12వ శతాబ్దంలోనే కుల, వర్ణ, లింగ వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడిన అభ్యుదయవాది బసవేశ్వరుడని కొనియాడారు. ఆయన బోధించిన 'కాయకమే కైలాసం' అనే సూక్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని, సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని ఆ మహనీయుడికి అంజలి ఘటించారు.

## కన్నెపల్లి ఎక్స్ రోడ్ వద్ద చలివేంద్రం ప్రారంభం

కౌటాల,ఏప్రిల్ 20 (ప్రజాదర్బార్): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని కన్నెపల్లి ఎక్స్ రోడ్ వద్ద ఆదివారం రోజున గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ మోర్లే పార్వతి మరియు కౌటాల ఎస్ఐ చంద్రశేఖర్ ప్రారంభించారు.వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ మోర్లే పార్వతి తెలిపారు. రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రజలు, వాహనదారులు, బాటసారులకు ఉపశమనం కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.ఎక్స్ రోడ్ వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల సమీపంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రంలో ప్రతిరోజూ చల్లటి మినరల్ వాటర్ అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఉపసర్పంచ్ సమత, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు మరియు యువకులు పాల్గొన్నారు.

# చింతకాని టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



చింతకాని ప్రజా దర్బార్ ఏప్రిల్ 20...(ప్రతినిధి)ప్రియతమ నేత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు చింతకాని మండల పార్టీ కార్యాలయంలో సోమవారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది . ముందుగా 76వ జన్మదిన కేకు ని మండల పార్టీ అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు కట్ చేశారు అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంచినారు చంద్రబాబు నాయుడు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు మండల పార్టీ కార్యకర్తలు నాయకులు తెలియజేశారు ఆ తదనంతరం చింతకాని ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు బ్రెడ్స్ పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, నాన్నక రామారావు, సీనియర్ నాయకులు నన్నక గోపాలరావు, మల్లెల సత్యనారాయణ, బండి ప్రసాద్ , సామినేని అప్పారావు, చింతనిప్పు ఉమారావు, మేడా త్రివేణి, చెడే లక్ష్మీప్రసాద్, కూచిపూడి సతీష్, పొనుగోటి బాబు, పొనుగోటి మోహన్రావు, పోనాటి పరిధి బాబు,తాళ్లూరి రాము, కొత్తపల్లి శివరాం, ముప్పాళ్ళ కోటయ్య ,కేత బోయిన సురేష్ జక్కి వీరబాబు, తాళ్లూరి శేఖర్ రావు, గురజాల చిన్న మాధవ శేషగిరి తదితర కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### - కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించి ప్రభుత్వం బోనస్ పొందాలి - ఉపాధి హామీ రాష్ట్ర డైరెక్టర్ గుమ్మడి సోమయ్య



మంగపేట, ఏప్రిల్ 20 (ప్రజాదర్బార్): రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలు ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకే నేరుగా తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని రాష్ట్ర ఉపాధి హామీ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య అన్నారు. సోమవారం మంగపేట మండలంలోని కమలాపురం శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఆవరణంలో మంగపేట రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి రైతు మిత్ర బృందం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆ కేంద్రాన్ని సోమయ్య ప్రారంభించి మాట్లాడారు. గ్రేడ్ వన్ రకం వరి ధాన్యానికి క్వింటాకు రూ.23 89 లు, కామన్ గ్రేడ్ వర్గాన్యానికి క్వింటా కు రూ 23 69 లు ప్రభుత్వం చెల్లిస్తుందని ప్రకటించారు. సన్న రకం వరి ధాన్యం క్వింటాకు 500 రూపాయల బోనస్ ను అదనంగా చెల్లిస్తుందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే వరి ధాన్యాన్ని విక్రయించాలని సోమయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో మంగపేట సహకార సంఘం సీఈఓ గౌరీ, మంగపేట సహకార సంఘం మాజీ చైర్మన్ తోట రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు అయ్యోరి యానయ్య, పెద్ది నరసింహారావు, చింత పున్నారావు, రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు బోనగాని యాదగిరి, ఏనుగుల నర్సమ్మిరెడ్డి, లతోపాటు 80 మంది రైతులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బసవేశ్వరుని జయంతి వేడుకలు



ప్రజా దర్బార్/ తిరుమలగిరి ఏప్రిల్ 20 సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ జ్యోతిరావు పూలే చౌరస్తాలో మహాత్మా బసవేశ్వరుని జయంతి వేడుకలు బలిజ సంఘం అధ్యక్షులు ఆరని సోమరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లితిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి గారులి వచ్చి పూలాభిషేకం చేశారు అదేవిధంగా బసవేశ్వరుని యొక్క ఆశయ సాధన కోసం కృషి చేయాలని చెప్పారు వారు 12వ శతాబ్దంలోనే కుల, లింగ వివక్షతకు వ్యతిరేకంగా సమాజంలో సంపన్న జాతులను మమేకం చేశారని కొనియాడారు ఈరోజు వారి జయంతిని స్ఫూర్తి తీసుకొని మనం అందరం పాటించవలసిన బాధ్యతను గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో తిరుమలగిరి మండల మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లన్న గారు, తిరుమలగిరి మండల మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్గారు, బిజెపి సీనియర్ నాయకులు ఎల్సోజు దీన్దాయల్ గారు, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుకూరి బాబు, బీసీ సంఘం తన్నీరు రాంప్రభూ , మెడబోయిన యాదగిరి, కామ్రేడ్ కడెం లింగన్న, రజక సంఘం నాయకులు పులిమామిడి సోమన్న, బీసీ సంఘం నాయకులు చేను శ్రీనివాస్, పులిమామిడి బిక్షం, స్వాతి రవి ,వంగరి బ్రహ్మం పద్మశాలి సంఘం నాయకులు చింతకింది మురళి తదితరులు ముఖ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### దర్యాపూర్ మోడల్ స్కూల్‌లో

# మధ్యాహ్న భోజనంపై అధికారుల తనిఖీ



ముత్తారం,ఏప్రిల్20(ప్రజాదర్బార్)ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామంలోని మోడల్ స్కూల్‌లో సోమవారం మధ్యాహ్న భోజన వంటలను ఎంపీడీఓ సురేష్ ఆకస్మికంగా పరిశీలించారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనం నాణ్యత,వంటశాల పరిశుభ్రత,ఆహార పదార్థాల నిల్వ విధానం వంటి అంశాలను ఆయన సమగ్రంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాపెల్లి రాజయ్య,పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు కూడా పాల్గొన్నారు.విద్యార్థులకు పోషకాహారం సమయానికి అందించడంతో పాటు,వంటశాలలో పరిశు భ్రతను కచ్చితంగా పాటించాలని ఎంపీడీఓ సురేష్ ఆదేశించారు. అలాగే,ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం సిద్ధం చేయాలని,నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఆహార పదార్థాల ఎంపికలో నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. తనిఖీ అనంతరం విద్యార్థులతో మాట్లాడిన అధికారులు,భోజనం నాణ్యతపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

### నేడు ఇంటర్ విద్యార్థులకు

# బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం



మునుగోడు ఏప్రిల్ 20 (ప్రజా దర్బార్)ప్రభుత్వ కళాశాలల్లో చదివి ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులకు నగదు బహుమతి ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం చేపట్టనున్నట్లు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.ప్రభుత్వ కళాశాలల్లో చదువుకు ప్రోత్సాహం కలిగించడానికి, ప్రభుత్వ విద్య పై నమ్మకం పెంపొందించడానికి మునుగోడు శాసనసభ్యులు శ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుకుని ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షల్లో ఆయా కళాశాలల్లో (2025-2026 విద్యా సంవత్సరంలో) మొదటి స్థానం, ద్వితీయ స్థానం, తృతీయ స్థానం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సన్మానం, లినగదు బహుమతిలి తో పాటు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం చేపట్టారు. మొదటి స్థానం సాధించిన వారికి 25000, ద్వితీయ స్థానం సాధించిన వారికి 15000, తృతీయ స్థానం సాధించిన వారికి 10000 రూపాయల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈనెల 21వ తేదీ మంగళవారం వారం రోజునఉదయం 11:00 గంటలకు మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## రేకుర్తి హిందూ సమ్మేళనంలో అలరించిన చిన్నారుల నాట్యప్రదర్శన







ప్రజాదర్బార్,కరీంనగర్ : నగరంలోని రేకుర్తి సాయి మహాలక్ష్మీ ఫంక్షన్ హాల్లో ఆదివారం రాత్రి నిర్వహించిన హిందూ సమ్మేళనంలో చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను అలరించాయి. ప్రముఖ కూచిపూడి నృత్య శిక్షకురాలు వేల్పుల స్వప్న కుమారి వద్ద కూచిపూడి నృత్య సాధన చేస్తున్న చిన్నారులు సుహానీ, హియస్వి, శరణ్య,శృతి, దేవన్షి, మయూఖ, స్ఫూర్తి, విణుగ్నలు ప్రదర్శించిన నాట్య ప్రదర్శనలు హిందూ సమ్మేళనంలో పాల్గొన్న ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు నృత్య శిక్షకురాలు వేల్పుల స్వప్న కుమారి, చిన్నారులను అభినందించారు.

## మొక్కజొన్న కేంద్రం ప్రారంభం




కాగజ్ నగర్. ప్రజాదర్బార్ ఏప్రిల్ 20 కాగజ్ నగర్ పట్టణంలోని బీట్ మార్కెట్లో మార్క్ ఫెడ్ మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. వారు మాట్లాడుతూ మక్కలు పండించిన రైతుల కోరిక మేరకు, వారికి మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మరియు ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావుల గారితో మాట్లాడి సిర్పూర్ నియోజకవర్గంలో రెండు మక్కల కొనుగోలు కేంద్రాలు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ఒక మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఈ రోజు కాగజ్ నగర్లో ప్రారం భించడం జరిగిందని, రెండో మక్కల కొనుగోలు కేంద్రం కౌటాలలో ప్రారంభిస్తామని తెలిపారు.రైతులు దళారులకు తక్కువ రేటుకు మక్కలు అమ్ముకోకుండా, రూ.2400 మద్దతు ధర పొందవచ్చునని చెప్పారు. ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## బసవేశ్వరుని బోధనలు అనుసరణీయం



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా దర్బార్ ): విశ్వగురు బసవేశ్వరుని జయంతిని పురస్కరించుకొని సోమవారం గద్వాల ఐడిఓసి వద్ద బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి అధికారులు, వీరశైవ సంఘం నేతలు పూలమాలలు వేసి పూజలు చేశారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ పాల్కురికి సోమ నాథుడు బసవ పురాణం ద్వారా కర్ణాటకకు చెందిన బసవన్న జీవితాన్ని తెలుగులో ప్రసిద్ధి చేశారన్నారు. బసవన్న తన వచన సాహిత్యంతో ప్రజలందరిని కులమతాలకతీతంగా ఏకం చేశారన్నారు. ఆయన బోధనలలోని సమదృష్టి ఎందరినో ఆకర్షించిందని, సూక్ష్మమైన తత్వం సులువుగా బోధపడేదని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, వీరశైవ సంఘం నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి అమరవీరులకు ఘన నివాళి

తిర్యాణి, ప్రజా దర్బార్ ఏప్రిల్ 20: మండల కేంద్రంలోని ఆదివాసీ కుమ్రంభీం భవనంలో సోమవారం ఇంద్రవెల్లి 1980, ఏప్రిల్ 20 ఘటనలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం ఫోటోకు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి సేన జిల్లా అధ్యక్షుడు కొట్నాక గణపతి మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం అభినందనీయమని పేర్కొన్నారు. ఆదివాసీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, వారి సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడ్మేత సంతోశ్, కొట్నాక తులసిరాం, ఆత్రం లక్ష్మన్, సిడం భగవంత్ రావు, కుమ్రం తిరుపతి, ఆత్రం ప్రభాకర్, ఆత్రం చిత్రు, వెడ్మ మధుకర్, తుంమ్రం సోనేరావు, ఆత్రం వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్న నేపథ్యంలో

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అనిత



మహాబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 20 (ప్రజాదర్బార్): వేసవికాలం దృష్ట్యా ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అనిత అన్నారు. సోమవారం మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు, ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారి మాట్లాడుతూ వడ దెబ్బకు గురైనప్పుడు శరీరంలోని లవణాలు నిర్జలీకరణ స్థితి ఏర్పడి నీరసం, తలనొప్పి, వాంతులు, నాలుక ఎండిపోవడం, మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్ళే అన్ని లక్షణాలు గాని లేక కొన్ని లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ మాట్లాడుతూ వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ గల ప్రదేశానికి చేర్చాలని, శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలని ఎండ దెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు, పప్పుకట్టు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలని అన్నారు. సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించాలని ప్రథమ చికిత్స చేసిన తరువాత దగ్గరలో గల ఆరోగ్య కేంద్రం/ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని తెలిపారు. వడ దెబ్బ తగలకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగడం/ఆడటం చేయరాదని తప్పనిసరి పరిస్థితులలో ఎండలోకి వెళితే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు తప్పక ధరించాలని, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలని నీరు మరియు ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలని, మత్తు పానీయాలు తీసుకోరాదని, ముఖ్యంగా ఇంటివద్ద వుండే పిల్లలు, 60 సం.ల. పై బడిన వారు, అనారోగ్యంతో బాధపడేవారు తరచుగా మంచినీరును, ఓఆర్ఎస్ ను త్రాగలని, ఒకవేళ నోరు ఎండుకపోవడం, దాహం వేయడం లక్షణాలు వుంటే దగ్గరలోని ఆశా కార్యకర్తను సంప్రదించాలని తెలిపారు. అలాగే బయట పనికి వెళ్ళేవారు ఉదయం 11 గంటలలోపు మరియు సాయంత్రం 4 గంటల తదుపరి పనిచేసుకొవాలని మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఓ ఆర్ యెస్ ద్రావణం ను ఒక లీటర్ పరిమాణం గల శుభ్రమైన పాత్రను తీసుకొని ఒక లీటర్ పరిశుభ్రమైన నీటితో ఒక ఓ ఆర్ యెస్ పాకెట్ ను పూర్తిగా కలిపి తయారు చేసే విధానాన్ని సమావేశం లో ప్రత్యక్షంగా చేసి చూపించారు. ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రం,ఆశా కార్య కర్త వద్ద, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామ పంచాయతీ లలో ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో కలవని అవసరం ఉన్నవారు ఉపయోగించుకోగలరని అన్నారు. పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడ దెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా వేసవి కాలంలో వచ్చే వ్యాధులపై పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని దీని కొరకు జిల్లా ప్రజలు ఎటువంటి వివరాలకైనా 9441471624 ఫోన్ నెంబర్ లో సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమశీలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపిహెచ్ఈఓ లు కేఎల్ఎన్ స్వామి, తోట శ్రీనివాస్, సుపెర్వైజర్ పుష్పలతా, రాజేందర్, అశ్విని, అరుణ,ఆరోగ్య కార్యకర్తలు, పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ నాయకపోడుల అస్తిత్వ పోరాటం

## – తప్పుడు జనాభా లెక్కలపై కలెక్టరేట్ ముట్టడి



నిర్మల్, ఏప్రిల్ 20(ప్రజాదర్బార్, ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వివిధ మాధ్యమాల ద్వారా వెల్లడించిన జనాభా గణాంకాలు వాస్తవ విరుద్ధంగా ఉన్నాయంటూ ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం శంఖారావం పూరించింది. తమ జాతి ఉనికిని ప్రశ్నార్థకం చేసేలా ఉన్న ఈ గణాంకాలను తక్షణమే సవరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ వద్ద సోమవారం భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ సర్వేల్లో దొర్లిన తప్పిదాలను ఏకరువు పెట్టారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఆరు లక్షల మంది ఉన్న నాయక పోడుల జనాభాను కేవలం పదహారు వేలుగా చూపడంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒక్క నిర్మల్ జిల్లాలోనే సుమారు 45 వేల మందికి పైగా జనాభా ఉన్నప్పటికీ, అధికారిక గణాంకాల్లో ఇంతటి వ్యత్యాసం ఉండటం వెనుక ఉన్న సాంకేతిక లోపాలను వారు ఎత్తిచూపారు. షెడ్యూల్డ్ తెగల జాబితాలోని సీరియల్ నంబర్ 6 లో గోండు, రాజగోండ్, నాయకపోడ్ వంటి వివిధ తెగలను కలిపి ఉంచడం వల్ల క్షేత్రస్థాయిలో జనాభా లెక్కింపు సక్రమంగా జరగడం లేదని, దీనివల్ల తమ ప్రత్యేక అస్తిత్వం దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో స్వతంత్రంగా ఉన్న తమ తెగను ఇతరులతో కలిపి చూపడం వల్ల ప్రభుత్వ రికార్డుల్లో వాస్తవ గణాంకాలు నమోదు కావడం లేదని వారు స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన అందాల్సిన విద్యా, ఉద్యోగ అవకాశాలు మరియు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఈ తప్పుడు లెక్కల వల్ల తమకు అందకుండా పోతున్నాయని నాయకులు ఆరోపించారు. రాబోయే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ జనగణనలో సీరియల్ నంబర్ 6 లోని ప్రతి తెగకు విడివిడిగా ప్రత్యేక కాలమ్‌లను కేటాయించి, వాస్తవ జనాభా వివరాలను సేకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత సర్వేలోని లోపాలను తక్షణమే సవరించి, అధికారిక రికార్డులలో మార్పులు చేయాలని కోరారు. ఈ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే తమ న్యాయమైన హక్కుల కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకపోడు ప్రతినిధులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంక గారి భూమయ్య, స్టీరింగ్ కమిటీ కన్వీనర్ సురపు సాయన్న, సాకి లక్ష్మణ్,మంద మల్లేష్,సుంచు శ్రీనివాస్, అర్జున్ లింగన్న, శివ శంకర్,బోసని రాజేశ్వర్,గుమ్ముల శ్రీనివాస్,పుష్పుర్,సర్పంచ్ నర్సన్న, సర్పంచ్ తిరుపతి,దినేష్, గణేష్,పోతురాజు శ్రీనివాస్, లింగల శ్రీనివాస్,శ్రీకాంత్, సాయికృష్ణ, ప్రభాకర్,బచ్చన్,ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో 'ఫోటో' ఇక్కట్లు

### ...యాప్ లో సాంకేతిక సమస్యలతో ఫీల్డ్ అసిస్టెంట్ల తంటాలు ...ముఖానికి పౌడర్ పూస్తేనే ఫోటో కాప్చర్ ...కొత్త నిబంధనలతో కూలీలు పరేషాన్




లోకేశ్వరం ఏప్రిల్ 20 (ప్రజా దర్బార్) గ్రామీణ ప్రాంతాల్లో పనిలేని పేదలకు ఒక ఏడాదిలో కనీసం వంద రోజులపాటు పని కల్పించాలనేది మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం. అయితే ఈ పథకంలో పారదర్శకత కోసం ఇటీవల కేంద్ర ప్రభుత్వం సరికొత్త మార్పులను తెచ్చింది. పని ప్రదేశంలో ఉదయం ఒకసారి, పని పూర్తయిన తరువాత అక్కడే మరోసారి కూలీల ఫోటోలను లింక్ యాప్‌లో ఫీల్డ్ అసిస్టెంట్లు ఆప్‌లోడ్ చేయాలనే విధానాన్ని తీసుకొచ్చింది. ప్రభుత్వం విధించిన నిబంధనల ప్రకారం కూలీల ఫోటోలు ఉదయం, సాయంత్రం కలిపి రెండు పూటలా యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అయితే, గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సమస్యల కారణంగా ఫొటోలు అప్‌లోడ్ కాకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూలీల ఫోటోలు యాప్ లో అప్లోడ్ చేయటానికి ఫీల్డ్ అసిస్టెంట్లు నానా తంటాలు పడుతున్నారు. సోమవారం లోకేశ్వరం మండలంలోని పిప్రి గ్రామంలో కూలీల ఫోటోలు కాప్చర్ కాకపోవటంతో ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ కూలీల ముఖానికి తెల్లని పౌడర్ పూసి ఫోటో తీసి యాప్ లో అప్లోడ్ చేశారు. ఫోటో కాప్చర్ కానివారు రోజంతా కష్టపడి పని చేసినా యాప్‌లో ఫొటో అప్‌లోడ్ కాకపోవడంతో వారి హాజరు నమోదు కావడం లేదు. దీంతో కూలి పనిని ఎలా లెక్కిస్తారని, ఆ మేరకు నగదును తమ ఖాతాలో ఎలా జమ చేస్తారని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మందికి ఈ ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాపోతున్నారు. వీరి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, నెట్‌వర్క్ లేని ప్రాంతాల్లో ఆఫ్‌లైన్ మోడ్‌లో ఫొటోలు తీసి, సిగ్నల్ ఉన్న చోట అప్‌లోడ్ చేసే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి







మునుగోడు ఏప్రిల్ 20 (ప్రజాదర్బార్) మునుగోడు మండలంలోని రత్తిపల్లి, జక్కల వారి గూడెం గ్రామాలలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ, తేమశాతం పాటిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని కోరారు. అదేవిధంగా రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కూడా ప్రభుత్వం తరపున కొనుగోలు చేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ హామీ ఇచ్చారు. రైతులు మద్దతు ధర కోసం ఐకెపి సెంటర్లో మాత్రమే తమ ధాన్యం విక్రయించాలని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సన్న వడ్ల రైతులకు బోనస్ కూడా కల్పిస్తామని చెప్పారు. మరి ముఖ్యంగా వర్షం వచ్చినప్పుడు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా తార్పాలిన్ అందివ్వడానికి మా సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు తహసిల్దార్ నేలపట్ల నరేష్, కాంగ్రెస్ పార్టీ మునుగోడు మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, ఆయా గ్రామాల సర్పంచులు, వార్డ్ మెంబర్లు, రైతులు పాల్గొన్నారు.

# ఆకుతోటపల్లిలో ఏర్నాగి ఇందిర అశోక్ ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్ ప్రతినిధి 20 ప్రజా దర్బార్:రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఎంతో సర్వంగ సిద్ధం చేసినటువంటి ఇందిరమ్మ ఇల్లును ఎమ్మెల్యే రెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు సీనియర్ నాయకులు జిల్లా పరిషత్ మాజీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆమనగల్లు మండలంలో అభివృద్ధి పథంలో 20 సంవత్సరములు ప్రజలకు సేవ చేసినటువంటి నాయకులు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని గతంలో ఎమ్మెల్యే కాంసెన్సీ నుండి 30 ఇండ్లు మంజూరు చేయడం జరిగినదని అన్ని పూర్తి చేయడం జరిగినవన్నీ ప్రగతి దశలో నిర్మాణం జరుగుతున్నదని వారు చెప్పారు అదేవిధంగా గ్రామంలో వలసలు ఇండ్లు లేకపోవడం వలన 50 ఇండ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు మాజీ ఎంపిటిసి సభ్యులు నిట్ట నారాయణ మాట్లాడుతూ ఆకు తోటపల్లి నుంచి ముదివెన్ వరకు రోడ్డు ఇబ్బందిగా రాకపోకలు జరగడం లేదు నా రోడ్డు మంజూరు చేయాలని నారాయణ ఎమ్మెల్యే కోరారు అదేవిధంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రషర్ నిర్మాణ పనులు ప్రభుత్వం మంజూరు చేయడం వలన 100 ఎకరంలో రైతుల వ్యవసాయ పనులు జరగడంలేదని పనులకు ఇబ్బందిగా జీవనోపాధి కల్పించడం జీవనం తంబించుకోవడం జరుగుతుందని మా ప్రదేశాన్ని వదిలి వేరే ప్రదేశంలో బదిలీ చేయాలని ఎమ్మెల్యేను కోరారు ఉప సర్పంచ్ ఓర్సు శ్రీను మాట్లాడుతూ కేఎల్ కాలువ నిర్మాణ పనులు మా గ్రామానికి కాలువ రావడం లేదు కేఎల్ కాలువ మా గ్రామానికి వచ్చేలా ఎమ్మెల్యే గారు శ్రద్ధ తీసుకొని మంజూరు చేయించాలని వారు తెలిపారు ఇందిరా ఇండ్ల ప్రారంభ కార్యక్రమంలో సర్పంచ్ నరేందర్ రెడ్డి ఉప సర్పంచ్ వర్సు శ్రీనివాసులు సభ్యులు సాజిద్ వనం విజయ్ కొమురమ్మ డీకే కృష్ణ ఇందిరమ్మ కమిటీ సభ్యులు జి బుచ్చయ్య రాజు షఫీ సత్తయ్య గ్రామ మెంబర్లు కో ఆప్షన్ నెంబర్లు ఎస్వీఎస్ జంగారెడ్డి గోవిందు కొండయ్య కాంగ్రెస్ నాయకులు విక్రమ్ వెంకటరమణ హౌసింగ్ ఏఈ శాలిని ఎంపీడీవో కుసుమ మాధురి ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వర్లు పంచాయతీ సెక్రెటరీ వినోద్ మరియు అన్ని మండలాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# చలివేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి




ములుగు, ఏప్రిల్ 19(ప్రజాదర్బార్): ములుగు జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ములుగు మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వేసవి కాలం ఎండలు ఎక్కువగా ఉన్నందున ములుగు మున్సిపాలిటీ వారు వారి వారి వార్డుల్లో ములుగు ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు పోలీస్ హెడ్ క్వార్టర్స్ ప్రాంగణంలో చలివేంద్రం వల్ల విధులు నిర్వహిస్తున్న పోలీసు వారికి గానీ,హెడ్ క్వార్టర్స్ కి వచ్చి వెళ్ళే వారికి ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి సీతక్క అన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున రాష్ట్ర ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నామనీ, అత్యవసర పనులు ఉంటే తప్ప ఎవ్వరు బయటికి రావద్దని మంత్రి సీతక్క సూచించారు ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్,మున్సిపాలిటీ కమీషనర్ రమేష్,ములుగు ఎస్ఐ ఉపేందర్ రావు, కౌన్సిలర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# మోమిన్‌పేటలో వీర శివ సమాజం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు





మోమిన్‌పేట, ఏప్రిల్ 20 ప్రజా దర్బార్. మానవతావాది, సంఘ సంస్కర్త మహాత్మా బసవేశ్వరుని జయంతిని మోమిన్‌పేటలో వీర శివ సమాజం వారి ఆధ్వర్యంలో సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా మోమిన్ పేట గ్రామంలోని బసవేశ్వర విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులు పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. వేడుకలలో భాగంగా ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని భజనలు, కీర్తనలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించగా "జై బసవన్న", "శరణు బసవ" నినాదాలతో మారుమోగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బసవేశ్వరుడు సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. కుల, మత భేదాలు లేకుండా సమాజం ముందుకు సాగాలన్న ఆయన బోధనలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. జయంతి వేడుకల ద్వారా యువతలో సేవా భావం, నీతి విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు ఈ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ కార్యక్రమంలో వీర శివ సమాజం సభ్యులు, ప్రజా ప్రతినిధులు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలాజీ నగర్లో వీధి దీపాల లేమి,దెబ్బతిన్న రోడ్లు, తాగునీటి కొరతతో ప్రజల వేదన





జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్ ఏప్రిల్ 20: జైనూర్ మండలంలోని బాలాజీ నగర్ కాలనీ ప్రస్తుతం మౌలిక వసతుల లోపంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా వీధి దీపాలు లేకపోవడంతో రాత్రివేళల్లో కాలనీ మొత్తం చీకటిలో మునిగిపోతూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తోంది. ఈ పరిస్థితుల వల్ల మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు బయటకు రావడానికే భయపడుతున్నారు.ఇక సిసి రోడ్డుపై కంకరలు పైకి వచ్చి చెల్లాచెదురుగా మారాయి. దీంతో కాలినడకన ప్రయాణించే వారికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వాహనదారులు కూడా ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. మరోవైపు ఎండాకాలం తీవ్రత పెరగడంతో కొళాయిల్లో నీరు అందక తాగునీటి సమస్య మరింత తీవ్రమైంది. రోజువారీ అవసరాలకు సరిపడా నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ మూడు ప్రధాన సమస్యలతో సతమతమవుతున్న బాలాజీ నగర్ వాసులు సంబంధిత అధికారులను వెంటనే స్పందించాలని కోరుతున్నారు. వీధి దీపాల ఏర్పాటు,సిసి రోడ్ల మరమ్మతులు,తాగునీటి సరఫరా పునరుద్ధరణ వంటి చర్యలు తక్షణమే చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మేక వనం పల్లి గ్రామంలో ఘనంగా హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహణ



మోమిన్ పేట ఏప్రిల్ 20 ప్రజా దరర్ మేక వనం పల్లి గ్రామంలో ఆదివారం హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందిని మాత, తెలంగాణ సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి కొత్త కోల్కొంద గ్రామ సర్పంచ్ కర్ణం కీర్తి రామకృష్ణ, హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంప్రదాయ వాతావరణంలో సాగిన ఈ సమ్మేళనం గ్రామ ప్రజల ఐక్యతను ప్రతిబింబించింది. కార్యక్రమం ఉదయం ప్రార్థనలతో ప్రారంభమై, అనంతరం పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. గ్రామాభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణ, యువత పాత్ర వంటి అంశాలపై వారు మాట్లాడారు గ్రామంలో విద్య, శుభ్రత, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. ఇటువంటి సమ్మేళనాలు గ్రామంలో ఐక్యతను పెంపొందిస్తాయని, ప్రతి సంవత్సరం మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం నందిని మాతను తెలంగాణ సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి కొత్త కోల్కొంద సర్పంచ్ కర్ణం కీర్తి రామకృష్ణ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే మంచి అలవర్చా



దండేపల్లి, ఏప్రిల్ 20(ప్రజా దర్బార్) : విద్యార్థి దశలోనే మంచి లక్షణాలు అలవర్చాలని మండల విద్యాధికారి మంత్రి రాజు సూచించారు. దండేపల్లి మండలం ద్వారక ప్రాథమిక పాఠశాలలో సోమవారం గుడ్ పర్సనాలిటీ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిన్నతనం నుండే విద్య బుద్ధులతో పాటు క్రమశిక్షణ, మంచి లక్షణాలు, మంచి అలవాట్లు, మంచి గుణం, మంచి ప్రవర్తన నేర్పించడం చేయాలని వివరించారు. మంచి లక్షణాలు గుర్తించి వారికి మంచి వ్యక్తిత్వ కార్డు ఇవ్వడం అభినందనీయం అని పొగిడారు. విద్యార్థుల మూర్తిమత్వంకు గుడ్ పర్సనాలిటీ కార్డ్స్ ఇవ్వడం వల్ల విద్యార్థులలో మంచి క్రమశిక్షణ పెరుగుతుందని, చెడు వ్యాసనాలకు దూరంగా ఉంటారని పేర్కొన్నారు. విద్యార్థులలో గమనించి, పెంపొందించిన మంచి అలవాట్లు, లక్షణాలను కార్డు రూపంలో అందించడం వలన విద్యార్థులు ఆ లక్షణాలను అభివృద్ధి చేసుకుంటూ మంచి వ్యక్తిత్వం గల దేశ పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. ఈ ప్రధానోపాధ్యాయులు నీరటి సురేష్ సార్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారక కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ చిన్న నర్సయ్య, ప్రధానోపాధ్యాయుడు నీరటి సురేష్ , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహాత్మా బసవ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రజాదర్బార్ ఏప్రిల్ 20 మహాత్మా బసవ జీవితం, సూత్రాలు సమాజానికి మార్గదర్శకమని వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్య శారద అన్నారు. జిల్లా వెనుకబడిన కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా బసవ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా సత్య శారద పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వారి చిత్రపటానికి పూల మాల వేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం, నైతిక విలువలను ప్రోత్సహించిన ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమ న్నారు. ప్రతి ఒక్కరూ మహాత్మా బసవ ఆదర్శాలను ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత ఆయన సందేశాలను గ్రహించి బాధ్యతాయు త పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై వి గణేష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి :ఎమ్మెల్యే వేముల



నకిరేకల్ ఏప్రిల్ 20 (ప్రజాదర్బార్)జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం హైదరాబాద్లోని ప్రెస్ అకాడమీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే వేముల కి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభమని, సమాజంలో జరుగుతున్న విషయాలను ప్రజలకు చేరవేయడంలో పాత్రికేయుల సేవలు ఎంతో ముఖ్యమని కొనియాడారు. ప్రెస్ అకాడమీ ద్వారా జర్నలిస్టుల కు శిక్షణా కార్యక్రమాలు, సౌకర్యాలను మరింత విస్తరించేందు కు కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల జర్నలిస్టులకు మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

# హసన్ పర్తి లో నూతన డీసీసీ బ్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు



హసన్ పర్తి ప్రజాధర్బార్ ఏప్రిల్ 20: హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలో గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమానికి మరో కీలక అడుగు పడింది. సోమవారం హసన్ పర్తి మండల పరిధి లోని పిఏసిఎస్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన హసన్ పర్తి డీసీసీ బ్రాంచ్ను జిల్లా కలెక్టర్ చాహత్ వాజ్పేయి,ఎంపీ కడియం కావ్య , కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, తో కలిసి ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఘనంగా ప్రారంభించినారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఈ నూతన బ్రాంచ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులు, మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, చిన్న వ్యాపారులు సులభంగా రుణాలు, డిపాజిట్ సేవలు ఇతర ఆర్థిక సౌకర్యాలను పొందేందుకు ఈ బ్రాంచ్ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో డీసీసీ బ్యాంకులు ప్రధాన వనరులుగా పనిచేస్తాయని, రైతులు ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని తమ వ్యవసాయ ఉపాధి కార్యకలాపాలను అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ సీఈవో వజీర్ సుల్తాన్, పిఏసిఎస్ ఇంచార్జ్ జగన్మోహన్ రావు, డిసిసిబి డీ.డీ. రవీందర్ , ఏవో అనురాధ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హసన్పర్తి లో రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ పనులు వేగవంతం


## ప్రమాదాల నివారణే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు, ఎంపీ కావ్య, కూడా చైర్మన్ ఇనుగాల



హసన్ పర్తి ప్రజాధర్బార్ ఏప్రిల్ 20: హసన్పర్తి మండల ప్రజల చిరకాల కోరిక అయిన రోడ్డు వెడల్పు ఆధునిక సెంట్రల్ లైటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా పెద్ద చెరువు మూల మలుపు వద్ద తరచూ చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చొరవతో ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. సుమారు కోటి యాభై లక్షల నిధులతో చేపట్టిన పనులకు ఇటీవల ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన చేయగా సోమవారం వరంగల్ ఎంపీ కడియం కావ్య, కూడా చైర్మన్ అండ్ జిల్లా అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామిరెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ. ప్రజల ప్రాణ భద్రతే తమ ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా హసన్పర్తి పెద్ద చెరువు మలుపు వద్ద గత రెండేళ్లుగా అనేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని విద్యార్థులు, ప్రజలు ప్రాణాలు కోల్పోయిన ఘటనలను దృష్టిలో ఉంచుకొని ఈ పనులను అత్యవసరంగా చేపట్టినట్లు తెలిపారు. ఇకపై ఒక్క ప్రాణం కూడా రోడ్డు ప్రమాదాల్లో కోల్పోకూడదనే సంకల్పంతో రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ పనులను వేగంగా పూర్తి చేస్తున్నాం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాత్రి వేళల్లో ప్రయాణికులకు స్పష్టమైన దృశ్యమానత కల్పించేందుకు సెంటర్ లైటింగ్ ఎంతో కీలకమని, దీని ద్వారా ప్రమాదాల శాతం గణనీయంగా తగ్గడమే కాకుండా ప్రయాణం మరింత సురక్షితంగా మారుతుందని పేర్కొన్నారు. అదే సమయంలో నగర సౌందర్యం కూడా మరింత పెరుగుతుందని తెలిపారు. హసన్పర్తిలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా రోడ్లు, లైటింగ్, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దశలవారీగా ప్రతి ప్రాంతంలో సమగ్ర అభివృద్ధి పనులు కొనసాగుతాయని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో 66వ డివిజన్ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన -- ప్రగతి పథం లక్ష్యంతో ప్రతి ప్రాంతాన్ని సమానంగా అభివృద్ధి చేస్తోంది. ఎక్కడా వెనుకబాటు లేకుండా ప్రతి డివిజన్కు సమాన న్యాయం జరుగుతుంది అని ఎమ్మెల్యే నాగరాజు, తెలిపారు. రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభం కావడంతో స్థానిక ప్రజలు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే నాగరాజు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీ పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, స్థానిక డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, నాయకులు గొర్రె కిరణ్, వీసం సురేందర్ రెడ్డి, చిర్ర విజయ్ కుమార్ , కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొరంగపల్లి గ్రామంలో

# వడగళ్ల వానకు మహిళ రైతుకు తీవ్ర నష్టం



మోమిన్ పేట ఏప్రిల్ 20 ప్రజా దర్బార్. మొరంగపల్లి గ్రామంలో అకస్మాత్తుగా కురిసిన వడగళ్ల వాన స్థానిక మహిళ రైతు పట్లోళ్ల పద్మమ్మ తీవ్ర ఆర్థిక నష్టాన్ని మిగిల్చింది. ముఖ్యంగా టమాట పంటపై ఈ ప్రకృతి విపత్తు గణనీయమైన ప్రభావం చూపింది. గ్రామానికి చెందిన మహిళ రైతు పట్లోళ్ల పద్మమ్మ 3 ఎకరాల పొలంలో సాగుచేసిన టమాట పంట పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపింది గత కొన్ని నెలలుగా ఎంతో శ్రమతో, పెట్టుబడులతో పండించిన పంట కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో వడగళ్ల వాన కురవడంతో చేతికొచ్చిన టమాట పంట నేలమట్టమై పోయింది. పంట మొత్తం నాశనమవడంతో మహిళ రైతు తీవ్ర నిరాశకు గురయ్యారు సుమారు లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని వాపోయింది ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే స్పందించి, నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని ఆమెతోపాటు, గ్రామస్తులు కోరుతున్నారు వ్యవసాయం మీద ఆధారపడిన కుటుంబాలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, సంబంధిత అధికారులు పర్యటించి పరిస్థితిని అంచనా వేసి సహాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తక్షణమే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఆమె కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో 'హెల్త్ ఏటీఎంలు'

## నిమిషాల్లో 130 పరీక్షలు-పేదలకు వేగవంతమైన ఉచిత వైద్య సేవలు.






కొత్తూరు, ఏప్రిల్ 20 (ప్రజా దర్బార్): ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరీక్షల కోసం గంటల తరబడి నిరీక్షించడం, రిపోర్టుల కోసం రోజుల తరబడి ఎదురు చూడాల్సిన ఇబ్బందులకు ముగింపు పలికే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పేదలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో హెల్త్ ఏటీఎంలను ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. ఈ అత్యాధునిక హెల్త్ ఏటీఎంలు కేవలం కొన్ని నిమిషాల వ్యవధిలోనే సుమారు 130 రకాల వైద్య పరీక్షలను ఆటోమేటిక్గా నిర్వహించే సామర్థ్యం కలిగి ఉన్నాయి. పరీక్షలు పూర్తయ్యిన వెంటనే వాటి రిపోర్టులు మొబైల్ ఫోన్కు వాట్సాప్ లేదా ఎస్ఎంఎస్ రూపంలో అందుబాటులోకి వస్తాయి. ప్రస్తుతం మాన్యువల్ విధానంలో పరీక్షలు చేయాలంటే ఎక్కువ సమయం పడుతుండగా, ఈ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రోగులకు త్వరితగతిన నిర్ధారణ చేసి వెంటనే చికిత్స అందించే అవకాశం కలుగుతుంది. మొదటగా కింగ్ కోఠి మరియు మలక్పేట్ ప్రభుత్వ ఆస్పత్రుల్లో పైలట్ ప్రాజెక్ట్గా ఈ హెల్త్ ఏటీఎంలను ప్రారంభించారు.

## మార్లవాయిలో ఇంద్రవెల్లి

# అమరవీరులకు ఘన నివాళులు



జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, ఏప్రిల్ 20:జైనూర్ మండలంలోని మార్లవాయి గ్రామంలో సోమవారం ఇంద్రవెల్లి అమరవీరులను గౌర విస్తూ నివాళులు అర్పించారు. గ్రామ సర్పంచ్ కనక ప్రతిభ, గ్రామ పెద్దలు అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి, వారి త్యాగాలను గంభీరంగా స్మరించారు. భూమి, భుక్తి, విముక్తి కోసం ప్రాణ త్యాగం చేసిన వీరుల స్ఫూర్తి నేటికి ఆదివాసి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 20ను ఆదివాసుల అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటూ "జల్, జంగల్, జమీన్" అనే నినాదం వెనుక ఉన్న పోరాట భావనను యువతకు చేరవేయడం అత్యంత అవసర మని అన్నారు. ఆదివాసుల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఉప సర్పంచ్ ఆత్రం రాజేశ్వర్,వార్డు సభ్యులు కనక భరత్, సోయం రాజు,తుంరం సీత, కొడప పుల్లబాయి,ధైర్య వంతి,అంగన్వాడి టీచర్ కొడప నెత్తుబాయి,ఆశా వర్కర్ ఆడ చంద్రకళ,వివోఏ సోయం సీత,గ్రామ పంచాయతి సిబ్బంది, యువజన సంఘాల సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వ సెల్‌ఫోన్ల పంపిణీ



జన్నారం , ఏప్రిల్ 20 ( ప్రజాదర్బార్)మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వం అందజేసిన సెల్‌ఫోన్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, ఎమ్మార్వో గేడేకర్ బక్కయ్య, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, సీడీపీఓ, సూపర్వైజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో డిజిటల్ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ సెల్‌ఫోన్లు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు త్వరగా చేరవేయడంలో, పిల్లల ఆరోగ్య వివరాలను నమోదు చేయడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నందు నాయక్, ఇందయ్య, ప్రవీణ్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు




జన్నారం, ఏప్రిల్ 20 (ప్రజాదర్బార్)ఈ రోజు నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని జన్నారం మండలంలోని ప్రాథమిక ఆసుపత్రి వద్ద ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ ఆసుపత్రి ఆయన చేత ప్రారంభించబడిన సందర్భంగా స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాన్ని పులిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ప్రసాద్ - మండల ప్రధాన కార్యదర్శి, గంధం పద్మారావు ,మండల ఉపాధ్యక్షులు,కటకం కోటేశ్ ,మండల యువనాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారు ఆయన ప్రజాసేవలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో మరింత విజయాలు సాధించాలని అన్నారు .

## మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల అభ్యర్థిత్వానికి 10 దరఖాస్తులు

జిన్నారం, ఏప్రిల్ 20 (ప్రజాదర్బార్): గడ్డపోతారం మున్సిపాలిటీలో కోఆప్షన్ సభ్యుల నియామకానికి సంబంధించి మొత్తం 10 దరఖాస్తులు అందినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య తెలిపారు. సోమవారం దరఖాస్తుల స్వీకరణకు చివరి రోజు కావడంతో అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ దరఖాస్తుల్లో మైనార్టీ వర్గం నుంచి నలుగురు, జనరల్ వర్గం నుంచి ఆరుగురు అభ్యర్థులు తమ అభ్యర్థిత్వాన్ని నమోదు చేసుకున్నట్లు వివరించారు. మున్సిపాలిటీలో మొత్తం నాలుగు కోఆప్షన్ సభ్యుల స్థానాలు ఖాళీగా ఉండగా, వాటిని భర్తీ చేయడానికి ఈ నెల 14వ తేదీ నుంచి నోటిఫికేషన్ జారీ చేసినట్లు కమిషనర్ తెలిపారు. నిర్దేశిత గడువు లోపల అందిన దరఖాస్తులను పరిశీలించి, నియమ నిబంధనల ప్రకారం అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసే ప్రక్రియను త్వరలో చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అభినవరెడ్డి



మరిపెడ ప్రజాదర్బార్ ఏప్రిల్ 20 :- వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చూసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నూకల అభినవరెడ్డి అన్నారు. సోమవారం మరిపెడ మండలంలోని పురుషోత్తమాయగూడెం గ్రామాల్లో రైతులతో కలిసి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా అభినవ రెడ్డి నాయక్ మాట్లాడుతూ ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని రైతులు ఉదయం లేదా సాయంత్రం సమయాల్లో కొనుగోలు కేంద్రాల వద్దకు రావాలని సూచించారు. ధాన్య కొనుగోళ్ళ విషయంలో రైతులను అక్కడి నిర్వాహకులు, మిల్లర్లు ఇబ్బందులు పెడితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతులను ఇబ్బందులు పెడితే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వమని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని చెప్పారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు సమన్వయంతో పని చేస్తూ, ఒక మంచి వాతావరణంలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పెండింగ్

# బిల్లులు వెంటనే చెల్లించాలి..!

### -కూలీలతో సమస్యలను తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు నందిపాటి వెంకన్న



మరిపెడ ప్రజా దర్బార్ ఏప్రిల్ 20 :- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలని సిపిఎం నాయకులు నందిపాటి వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో కొమ్ముగుంట రాళ్ల దగ్గర జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ గ్రామంలో సుమారు 1200 మంది ఉపాధి కూలీలు ఉండగా వారంతా 9 వారాల నుండి పనిచేస్తున్నట్లు తెలిపారు. పనిచేస్తున్న ప్రదేశం ఎంతో దూరం ఉన్నప్పటికీ పనిచేయాలని ఆలోచనలతో కూలీలు ఎండలో కాలు నరకన నడుచుకుంటూ కిలోమీటర్ల కొద్ది దూరం వెళుతున్నారని తెలిపారు. అంతేగాక పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేవన్నారు. కూలీలకు సౌకర్యాలు కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం వైదొలిగిందని వెంకన్న ఆరోపించారు. పనికి కావలసిన పారలు తట్టలు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, ఇవ్వకుండా నిధుల కొరతను విధించిందని ఆరోపించారు. రాష్ట్రాలకు 40% కేంద్ర ప్రభుత్వం 60% నిధులను కేటాయించడం జరిగిందని, కేంద్ర ఇవ్వదు రాష్ట్రం పంపదు తద్వారా కూలీలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పేరు మార్చిడి పేరుతో ఉపాధి చట్టానికి తూట్లు పెట్టి ఉపాధి పథకంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం చేసిన పనికైనా డబ్బులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారం రోజులలో డబ్బులు కూలీలకు చెల్లించుకుంటే ఇదే కూలీల చేత ప్రభుత్వ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పెండింగ్ బిళ్ళలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య, వార్డు సభ్యులు నందిపాటి ఉప్పలమ్మ, జినక ఉపేందర్, అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు జనక ప్రమోద్, ఉపాధి కూలీలు జినక రాములు , జినక బాలకృష్ణ, కత్తుల మహేష్, జిన్న ఎల్లయ్య, సోమయ్య, వెంకన్న, ఎల్లమ్మ, మాధవి, ధనమ్మ, సుభద్ర, రాధ, మైసమ్మ, ఉప్పలమ్మ, లక్ష్మి, వెంకన్న, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయకుంటే రాజీనామా లకు సిద్ధం

### - ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన డిప్యూటీ సర్పంచ్ 5గురు వార్డు సభ్యులు- వార్డు సభ్యుల పదవులను రాజీనామా చేయడానికి కూడా వెనకాడం




కొత్తూరు, ఎప్రిల్ 20 (ప్రజా దర్బార్): కొత్తూరు మండల పరిధిలోని కోడిచెర్ల తండా గ్రామ పంచాయతీలోని పంచాయతీ కార్యదర్శి గుడాల మౌనిక ను బదిలీ చేయాలని డిప్యూటీ సర్పంచ్ స్వప్న రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో 5 గురు వార్డ్ సభ్యులతో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్ ప్రజావాణి లో లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసి వాటి ప్రతులను స్థానిక విలేకరులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ స్వప్న రాందాస్ నాయక్, వార్డు సభ్యులు మాట్లాడుతు కోడిచర్ల తండా గ్రామ పంచాయతీ ఏర్పాటు అయినప్పటి నుండి దాదాపు 7 సంవత్సరాల నుండి కొడిచెర్ల తండాకు పంచాయతీ కార్యదర్శిగా మౌనిక కొనసాగుతున్నారని పేర్కొన్నారు. కార్యదర్శిని బదిలీ చేయాలని పలుసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికిని పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయడం లేదని వారు అన్నారు. డిప్యూటీ సర్పంచ్ వర్గం,సర్పంచ్ వర్గాల మధ్యలో విభేదాలు సృష్టస్తూ చాడీలు చెప్తు సర్పంచ్ వర్గానికి అనుకూలంగా ఉంటున్నారని వారు ఆరోపించారు. సాధారణ బాడీ మిట్టింగ్ లో తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదం పొందినప్పటికిని తీర్మానాలు ఇవ్వకుండా పంచాయతీ కార్యదర్శి తన దగ్గర పెట్టుకొని రెండు వర్గాల మధ్య పంచాయతి సృష్టిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యదర్శిని తీర్మానం ఇవ్వమని వార్డు సభ్యులు అడిగితే సర్పంచ్ తీర్మానం మీద సంతకం చేయలేదంటూ ఆమె వార్డు సభ్యులతో వాదించడం జరుతుందని వారు తెలిపారు. ప్రస్తుతం అంగన్వాడీ తీర్మానం, డ్వాక్రా భవన్ తీర్మానం ప్రభుత్వ భూమి సర్వే నం 260 ఫెన్సింగ్ తీర్మానం కార్యదర్శి దగ్గర పెట్టుకొని సర్పంచ్ సంతకం చేయలేదని, సర్పంచ్ వర్గానికి సంబందించిన పనులకు మాత్రం ఎప్పటికి అప్పుడు తీర్మానాలు ఇస్తూ సహకరిస్తునరాని వారు పేర్కొన్నారు. ఒక ప్రభుత్వ అధికారి అయి ఉండి ఒక వర్గానికి అనుకూలంగా ఉంటున్నారని పంచాయతీ కార్యదర్శి బదిలీ అయితే మా గ్రామ పంచాయతీలో ఎటువంటి ఘర్షణ వాతావరణానికి తావు ఉండదని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి మౌనిక ను బదిలీ చేయాలనీ పంచాయతీ కార్యదర్శిని పై అధికారులను (ఎంపీఓ, ఎంపీడీఓ,డియేల్పీఓ,డిపిఓ )లకు పలూసార్లు పిర్యాదు చేసిన పట్టించు కోవడం లేదని ప్రజావాణి లో కలెక్టర్ కు పిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి మౌనిక ను బదిలీ చేయని పక్షంలో 5గురు వార్డు సభ్యులు తమ వార్డు సభ్యుల పదవులకు రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నామని అన్నారు. గ్రామ పంచాయతీలో ఆ కార్యదర్శి గుడాల మౌనిక విధులలో వున్నంతవరకు గ్రామ పంచాయతీ లో నికి వెళ్ళేదే లేదని తేల్చిచెప్పారు. పిర్యాదు స్వీకరించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్యదర్శి బదిలీ అయ్యేటట్టు ఆదేశాలు జారీ చేస్తానని కలెక్టర్ సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సంతోష్ నాయక్,వినోద్ నాయక్, లలిత భాస్కర్ నాయక్,బిచ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వరాలిచ్చే గ్రామ దేవతకు కిరీటం

## - బీఆర్ఎస్ యువ నాయకుడు రవీందర్ రెడ్డి..!





కొందుర్గు ఏప్రిల్ 20(ప్రజాదర్బార్):- రంగారెడ్డి జిల్లాలోని ఫరూఖ్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామ పంచాయతీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచే మైసమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక ఘట్టం చోటుచేసుకుంది. గ్రామ దేవతగా, ఊరిని కాపాడే తల్లిగా, దృష్టి దోషాలను నివారించే శక్తి స్వరూపిణిగా భావించే మైసమ్మ అమ్మవారికి కిరీటం సమర్పించడం గ్రామస్థుల్లో భక్తి భావాన్ని మరింత పెంచింది. ఇటీవల గ్రామంలో నూతనంగా నిర్మించిన మైసమ్మ గుడి ఆలయంలో దేవతకు కిరీటం సమర్పించాలని గ్రామ పెద్దలు, భక్తులు నిర్ణయించారు. ఈ సందర్భంగా కొందుర్గు మండలం మహాదేవ్ పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు బోడంపాటి రవీందర్ రెడ్డిని గ్రామస్తులు సంప్రదించారు. వారి విజ్ఞప్తిని స్వీకరించిన రవీందర్ రెడ్డి తక్షణమే స్పందించి, ఆలయానికి కిరీటం అందజేసి తన భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. మైసమ్మ తల్లికి కిరీటం అలంకరించిన వేళ ఆలయంలో భక్తి పారవశ్యం నెలకొంది. గ్రామస్తులు దీన్ని శుభసూచకంగా భావిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ఎప్పటికప్పుడు గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండే రవీందర్ రెడ్డి గారు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కూడా అదే స్థాయిలో సహకారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ దేవతకు కిరీటం సమర్పించడం ద్వారా ఆయన తన భక్తిని, గ్రామంపై ఉన్న ప్రేమను చాటుకున్నారని అన్నారు. అలాగే, ఇలాంటి సేవా భావం కలిగిన నాయకులకు దేవత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, మరిన్ని విజయాలు సాధించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డిపై ప్రశంసల వర్షం కురిపిస్తూ, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మొత్తం మీద మొగిలిగిద్ద గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామీయ ఆధ్యాత్మిక సంప్రదాయాలను ప్రతిబింబించడమే కాకుండా, ప్రజా నాయకత్వం మరియు భక్తి భావం కలిసిన అరుదైన సంఘటనగా నిలిచింది.

## రోడ్డు పక్కన గుట్టలు గుట్టలుగా చాక్లెట్లు..!



మరిపెడ ప్రజాదర్బార్ ఏప్రిల్ 20:- ఇష్టంగా తింటారు. ప్రేమికులు తమ ప్రేమను వ్యక్తపరిచేందుకు చాక్లెట్ నే ఎక్కువ ఇస్తుంటారు. ప్రేయసి అలకబూనినప్పుడు చాక్లెట్ దివ్య ఔషధమని ఎవరిని అడిగినా చెబుతుంటారు. ఇలా బంధాలను కలపడానికి, మధురానుభూతులు పంచడానికి ఉపయోగపడే చాక్లెట్లను రోడ్డు పక్కన పడేశారు గుర్తుతెలియని వ్యక్తులు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ సూర్యాపేట రోడ్డు ఎస్సారెస్పీ కాలువ పక్కన చోటుచేసుకుంది. రోడ్డు పక్కన చాక్లెట్లు కుప్పలుగా పారేశారు. అయితే, వీటిని కొందరు స్థానికంగా ఉన్న చిన్న పిల్లలు, యువకులు తమ బ్యాగులలో నింపుకోవడానికి ఎగపడ్డారు. తీరా ఇంటికి తీసుకెళ్లి చూడగా అవన్నీ కాలం చెల్లినవిగా గుర్తించారు. ఎవరైనా షాప్ తీసేసే సమయంలో తన షాప్ లో మిగిలిపోయిన చాకోలెట్లను ఇలా పడేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా కాలం చల్లని చాక్లెట్లు అమ్ముతున్న అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇలా రోడ్డు పక్కన పడేయటం ప్రజలకు అర్థం కాని పరిస్థితి తెలిసి తెలియక పిల్లలు తినే పరిస్థితిలో వాళ్ల ప్రాణానికి ముప్పు కలిగే పరిస్థితి నెలకొందాన్ని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఉపాధి హామీ కూలీలు అప్రమత్తంగా ఉండాలి



ప్రజాదర్బార్, యాచారం, ఏప్రిల్ 20: ఎండలు తీవ్రంగా ఉన్నందువల్ల ఉపాధి హామీ కూలీలు అప్రమత్తంగా ఉండాలని యాచారం మండల ఎంపీడీఓ రాధారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి గ్రామాన్ని సోమవారం రోజు గ్రామ సర్పంచ్ కోలన్ రమాదేవి మల్లారెడ్డి తో కలిసి పర్యటించడం జరిగిందని అన్నారు. గ్రామంలో ఉపాధి హామీ పనులను ఆమె పర్యవేక్షించారు. అనంతరం కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల వీలైనంతవరకు ఉపాధి హామీ కూలీలు జాగ్రత్తగా ఉండాలని కూలీలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. వేసవి తాపం నుండి తట్టుకునేందుకు ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా కూలీలకు ముందస్తు జాగ్రత్తగా ప్రథమ చికిత్స కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత పంచాయతీ కార్యదర్శి ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహాన్ని సందర్శించిన తహసీల్దార్




బెజ్జంకి,ఏప్రిల్ 20(ప్రజాదర్బార్):సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆదేశాల మేర మండల కేంద్రంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహాన్ని సోమవారం స్థానిక తహసీల్దార్ కె.శ్రీకాంత్ సందర్శించారు. వసతి గృహంలో భోజన నాణ్యత, వసతులు, పరిసరాల పరిశుభ్రత గూర్చి వసతి గృహ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహ గదులను,పరిసరాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని సిబ్బందికి ఆయన సూచించారు.

## దాచారంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బెజ్జంకి,ఏప్రిల్ 20(ప్రజాదర్బార్): మండలంలోని దాచారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ భైర మానస-రాజేందర్ సోమవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి హాజరయ్యారు. రైతులు కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దత్తు ధర పొందాలని భైర మానస ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీటి బాలనర్సు,వార్డు సభ్యులు, రైతు సంఘ నాయకులు,సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి, సంక్షేమానికి, నిలువెత్తు నిదర్శనం ముఖ్యమంత్రి చంద్రబాబు

## -కొత్తూరు మండలం టీడీపీ అధ్యక్షులు గురుకుంట గణేష్ గౌడ్-

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు జన్మదిన వేడుకలు



కొత్తూరు, ఎప్రిల్ 20 (ప్రజా దర్బార్): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని కొత్తూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గురుకుంట గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ గౌడ్ మాట్లాడుతూ.. అక్షరాల్లో రాయలేని ఒక మహా ప్రస్థానం చంద్రబాబు జీవితం అని అభివృద్ధి అనే పదానికి, సంక్షేమం అనే సంతకానికి ఆయనొక నిలువెత్తు సాక్ష్యం అన్నారు. తెలుగుజాతి గర్వించ దగ్గ నాయకుడి జన్మదినం మనందరికీ పర్వదినం అని తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ,అన్ని వర్గాల వారి అభ్యున్నతికి నిరంతరం కృషి వలురు ,అపర భగీరథుడు భారత దేశ విజనరీ నాయకుడు, మీ విజన్,ధైర్యం మాకు ఎప్పుడు స్ఫూర్తి దాయకం అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రన్ని ప్రగతి పథంలో నడిపించాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల టియేన్ టియుసి అధ్యక్షుడు కమ్మరి యాదగిరి చారి, మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగగళ్ళ రంజిత్ కుమార్, మున్సిపాలిటీ అధికార ప్రతినిధి బుచ్చయ్య, కృష్ణ, మిర్చిల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజాదర్బార్) నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి , జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జీవి శ్యాంప్రసాద్ లాల్, జెడ్పి సీఈవో దేవ సహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 45 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు అలసత్వం ప్రదర్శించొద్దని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్ అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వాన్ని చాటిన మహాత్మా బసవేశ్వరుడికి ఘనంగా జయంతి వేడుకలు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజాదర్బార్) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆఫీస్ లోవందల సంవత్సరాల క్రితమే కుల, వర్ణ, లింగ వివక్షను వ్యతిరేకించి సర్వమానవ సమానత్వాన్ని చాటిచెప్పిన మహాత్ముడు బసవేశ్వరుడని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచ్చకుళ్ళ డాక్టర్ రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. మహాత్మ బసవేశ్వరుడి జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బసవేశ్వరుడి జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే, హాజరై బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. బసవేశ్వరుడు సాంప్రదాయక సమాజంలో కుల, మత భేదాలకు వ్యతిరేకంగా పోరాడిన ఒక అభ్యుదయ వాది అని తెలిపారు మానవతా విలువలను ఆచరణలో పెట్టడం ద్వారా ఆ మహనీయుడి ఆశయాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. బసవేశ్వరుడి మార్గంలో ప్రతీఒక్కరు నడవాలని, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మార్పులకు శ్రీకారం చుట్టిన గొప్ప సంస్కర్త మహాత్మా బసవేశ్వరుడని, ఆయన బోధించిన అభ్యుదయవాద సంప్రదాయమే నేడు లింగాయత్ ధర్మంగా మారిందన్నారు. 12వ శతాబ్దంలోనే మహిళలకు సముచిన స్థానం కల్పించారని, బసవేశ్వరుడు చెప్పిన సిద్ధాంతాలను కేవలం మాటల్లో కాదు, మన జీవితాల్లో ఆచరణలో పెట్టి ఆయన చూపిన మార్గంలో నడిచినప్పుడే ఆయనకు మనం నిజమైన గౌరవం తెలిపినట్లవుతుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ మూఢనమ్మకాల పైన నిరంతరం పోరాటం చేసిన మహానుభావుడు బసవేశ్వరుడు అన్నారు. ప్రప్రథమ సంఘసంస్కర్త సమతవాది అని ఎమ్మెల్యే ప్రశంసించారు. అణగారిన వారి వర్గాల పట్ల ఆశావాది నిరంతర మార్గదర్శకుడని, బసవేశ్వరుని మార్గాన్ని ముందుకు సాగాలని, సమాజ అభివృద్ధికి పాటుపడాలని ఆయన తెలిపారు. ఆ రోజుల్లోనే స్త్రీలకు సమాన అవకాశాలు కల్పించారని ఎమ్మెల్యే అన్నారు. లింగాయత్ కుల సంఘ నాయకులు నాగర్ కర్నూల్ పట్టణంలో బసవేశ్వరుని విగ్రహం బసవేశ్వర భవన ఏర్పాటుకు కృషి చేయాలని కోరగా అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ శాఖ అధికారి శ్రీరాములు, జిల్లా గౌరవ అధ్యక్షుడు జెమిని సురేష్, జిల్లా ప్రెసిడెంట్ గిరిజ శంకర్, సెక్రెటరీ రాజేష్, మమ్మాయిపల్లి రాజు, మహదేవన్పేట రవిశంకర్, రాజేష్ వీరశైవ లింగాయత్ సభ్యులు పాల్గొన్నారు.

# కాకతీయ నగర్ లో ఘనంగా 'హిందూ సమ్మేళనం'




మల్కాజిగిరి, ఏప్రిల్ 20,(ప్రజాదర్బార్): నేరేడ్మెట్ కాకతీయ నగర్ బస్తీ హిందూ సమ్మేళనం ఆదివారం రాత్రి స్థానిక గౌరీ శంకర్ అపార్ట్మెంట్ వద్ద ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ ప్రాంత సహ ధర్మ జాగరణ సమన్వయకర్త శ్రీ రామ చంద్రుని శ్రీనివాస్, మహిళా వక్తగా విశ్వ హిందూ పరిషత్ ప్రాంత ఉపాధ్యక్షురాలు డాక్టర్ సునీత రామ్మోహన్, ముఖ్య అతిథిగా శ్రీ మహాయోగి మాణికేశ్వరి మాత మానస మహా మందిరం వేద పాఠశాల ఆచార్యులు శ్రీ మల్లికార్జునస్వామి హి రేమట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువుల్లో ఐక్యత ఎంతో అవసరమని, అందరూ పరివర్తనను ఆచరించాలని, హిందువులందరూ కులాల కతీతంగా

ఐక్యంగా హిందూ వ్యతిరేక శక్తు లపై పోరాడాలని కోరారు. సనాతన ధర్మంలో మహిళలను శక్తిగా కొలుస్తారని, భూమినీ గోమాతగా, నదిని గంగా మాతగా, గోవుని గోమాతగా పూజిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురు ఆశా శిష్య బృందం చేసిన కూచిపూడి, భరతనాట్యం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు చూపరు లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. డివిజన్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మితో బాటు పరిసర ప్రాంతాల హిందూ బంధు వులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వడదెబ్బ.. తస్మాత్ జాగ్రత్త. పగటిపూట పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

## – జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్య నిపుణులు





కొత్తూరు,ఎప్రిల్ 20 (ప్రజా దర్బార్): ఈ ఏడాది మార్చి మాసం నుంచే ఎండలు దంచి కొడుతున్నాయి. ఏప్రిల్, మే మాసాలలో ఎండ తీవ్రత మరింత ఎక్కువగా ఉండవచ్చని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జాగ్రత్తలు తీసుకోకుంటే వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు అంటున్నారు. వడదెబ్బ గుర్తించకుంటే ముప్పువాటిల్లే ప్రమాదం ఉంది. ముందస్తు జాగ్రత్తలతో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఏప్రిల్ మొదటివారం నుంచే పగటిపూట ఎండలు తీవ్రమయ్యాయి. వృద్ధులు, చిన్నారులు, పగటిపూట ఎండలో బయటకు వెళ్లకుండా చూసుకోవాలి. 39 డిగ్రీలు మొదలుకుని 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ సమయంలోనే వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులను పగటిపూట ఎండలో బయటకు రాకుండా చూసుకోవాలి. వృత్తిరీత్యా బయ టకు వెళ్తున్న వారు తలకు ఎండవేడి తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఎక్కువ పోషకాలు ఉన్న పండ్లు, నీరు ఎక్కువ మోతాదులో తీసుకోవాలి.

– వడదెబ్బ జాగ్రత్తలు

ఎండల ధాటికి వడదెబ్బ ప్రభావం శరీరంపై పడే అవకాశం ఉంది. శరీరంలో నీటిశాతం తగ్గితే వడదెబ్బ తగులుతుంది. అందువల్ల వేసవి కాలంలో శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలి. ఎండలో తిరగడంతో రక్తకణాలు కుంచించుకుపోతాయి.

– తీసుకోవాల్సిన జాగ్రత్తలు.

ఇంటినుంచి బయటకు వచ్చే సమయంలోనే గొడుగు తీసుకువెళ్లాలి,తలకు క్యాప్ ధరించాలి. రోజుకు ఐదు నుంచి ఆరు లీటర్ల నీరు తప్పక తీసుకోవాలి. సమయానికి తగిన ఆహారం తీసుకోవాలి,ఉప్పు కలిపిన ద్రవాలు తాగాలి,వదులైన కాటన్ దుస్తులు ధరించాలి,పుచ్చకాయ, కొబ్బరిబోండాలు.. మజ్జిగ ఎక్కువగా తీసుకోవాలి,కళ్లకు వేడి తగలకుండా సన్గ్ల?సలు పెట్టుకోవాలి,ఉడికించిన పచ్చిమామిడికాయ రసంలో ఉప్పు జీలకర్ర కలిపి తాగితే వడదెబ్బ తగలదు.

–వడదెబ్బ తగిలితే..

నీరు ఉల్లిపాయరసం రెండు కణతలకు, ఛాతీమీదపూస్తే వడదెబ్బ నుంచి ఉపశమనం లభిస్తుంది. వడదెబ్బ తగిలిన వారి ముఖంమీద, ఒంటి మీద నీళ్లు చల్లుతూ ఉండాలి. గ్లాసుడు నీటిలో నిమ్మరసం, చిటికెడు ఉప్పు కలిపి తాగిస్తూ ఉండాలి. శరీరం మీద ఉన్న దుస్తులను వదులు చేసి విశ్రాంతి తీసుకోవాలి. వేడి వేడి పలచటి గంజీలో ఉప్పు వేసి తాగించాలి.

– చిన్నారుల పట్ల జాగ్రత్తలు అవసరం

ఎండ ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో చిన్న పిల్లలను బయటకి తీసుకువెళ్లినపుడు వారి రక్షణకు తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలి. ఉదయం 10గంటలలోపు, సాయత్రం 5గంటల తర్వాత సమయాల్లో మాత్రమే బయటకు తీసుకువెళ్లాలి. అత్యవసరమై వెళ్లాల్సి వస్తే తలపై టోపీ లేక మెత్తటి దుస్తులు కప్పితీసుకువెళ్లాలి. చిన్నారులకు వేడి ప్రభావం తగిలితే వడదెబ్బ సోకే అవకాశం ఉంటుంది. వడదెబ్బ తగిలినవారిని వెంటనే స్థానిక ఆస్పత్రిలో చేర్చి సరైన సమయంలో వైద్య చికిత్స అందించాలి.

– వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, చిన్నారుల పట్ల జాగ్రత్తలు తప్పనిసరి.

పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు జాగ్రత్తలు తీసుకోవాలి. పళ్ళు,మంచి నీరు ఎక్కువ శాతం తీసుకోవాలి. తప్పనిసరి ఉంటేనే బయటకు వెళ్ళాలి. వడ దెబ్బకు గురైతే వెంటనే అస్పత్రికి తీసుకెళ్ళాలి. వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది 24 గంలు అందుబాటులో ఉంటాం.

# గీతంలో ఎన్సీసీ పై అవగాహన



పటాన్ చెరు, ఏప్రిల్ 20, (ప్రజాదర్బార్): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని క్రీడలు, ఎన్సీసీ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో, నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్.సీ.సీ) క్యాడెట్లకు సోమవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్.సీ.సీ.లోని పరిధి, శిక్షణ, అవకాశాల గురించి ఈ కార్యక్రమంలో పరిచయం చేశారు. ఈ సమావేశంలో వార్షిక శిక్షణా శిబిరం (ఏటీసీ), గణతంత్ర దినోత్సవ శిబిరం (ఆర్డీసీ) తల్ సైనిక్ శిబిరం (టీఎస్సీ) ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (ఈబీఎస్బీ) శిబిరంతో సహా వివిధ శిబిరాల ప్రాముఖ్యతను ఎన్.సీ.సీ. అధికారి, సీనియర్ క్యాడెట్లు వివరించారు. ప్రజెంటేషన్లు, వీడియోల ద్వారా, క్యాడెట్లకు మ్యాప్ రీడింగ్, దిక్సూచి వినియోగం, దూరాన్ని అంచనా వేయడం, క్షేత్ర సంకేతాలు, నిర్ధారిత సమయంలో టెంట్లు వేయడం, డ్రిల్, శారీరక శిక్షణ, ఆయుధ నిర్వహణ, సాంస్కృతిక మార్పిడి, జాతీయ స్థాయి పోటీలు వంటి కార్యకలాపాలను పరిచయం చేశారు. క్రమశిక్షణ, నాయకత్వం, జట్టు స్ఫూర్తి, జాతీయ భావనను పెంపొందించడంలో ఈ శిబిరాల పాత్రను ఈ సందర్భంగా ప్రముఖంగా తెలియజేశారు. ఎన్సీసీ శిక్షణ కేవలం సాధారణ డ్రిల్స్ కు మాత్రమే పరిమితం కాదని, బాధ్యతాయుతమైన, ఆత్మవిశ్వాసం గల పౌరులుగా తీర్చిదిద్దే పరివర్తనాత్మక అనుభవాలను అందిస్తుందని ఈ కార్యక్రమం ప్రస్ఫుటీకరించింది. అసోసియేట్ ఎన్.సీ.సీ. అధికారి లెఫ్టినెంట్ ఎస్.అజయ్ కుమార్ సీనియర్ క్యాడెట్ల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ఎస్సీ బాలుర హాస్టల్‌పై తహసీల్దార్ ఆకస్మిక తనిఖీ:శుభ్రతపై కఠిన ఆదేశాలు



కొందుర్గు ఏప్రిల్ 20(ప్రజాదర్బార్):–కొందుర్గు మండలంలో విద్యార్థుల వసతి గృహాల పరిస్థితిపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో మండల తహసీల్దార్ ఆజమ్ అలీ ఆకస్మికంగా కొందుర్గు మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను సందర్శించి సమగ్రంగా తనిఖీ నిర్వహించారు. హాస్టల్‌లోని గదులు, వంటశాల, భోజనశాల, నీటి సదుపాయాలు, బాత్రూమ్‌లు తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించిన తహసీల్దార్, విద్యార్థులు నివసిస్తున్న పరిస్థితులపై వివరాలు సేకరించారు. హాస్టల్‌లో శుభ్రత లోపించిన ప్రాంతాలను గుర్తించి, వెంటనే పరిశుభ్రత చర్యలు చేపట్టాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకంగా బాత్రూమ్‌ల పరిస్థితిపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, మరమ్మతులు అత్యవసరంగా పూర్తి చేయాలని సూచించారు. నీటి లీకేజీలు, డ్రైనేజ్ సమస్యలు, శానిటేషన్ లోపాలు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని హెచ్చరించారు. హాస్టల్ పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, వ్యర్థాలను సక్రమంగా తొలగించాలని ఆదేశించారు. అలాగే విద్యార్థులతో ముచ్చటించిన తహసీల్దార్, వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆహార నాణ్యత, తాగునీటి సరఫరా, పడకల సదుపాయాలపై కూడా ప్రత్యేకంగా విచారణ జరిపారు. “విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు ఎలాంటి రాజీ ఉండకూడదు. ప్రభుత్వ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉండేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలి” అని తహసీల్దార్ ఆజమ్ అలీ స్పష్టం చేశారు. ఈ తనిఖీ సందర్భంగా సంబంధిత అధికారులు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు. అధికారుల ఆకస్మిక తనిఖీతో హాస్టల్ నిర్వహణలో మెరుగుదల రావాలని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# కలెక్టరేట్లో ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు



నిర్మల్, ఏప్రిల్ 20(ప్రజాదర్బార్, ప్రతినిధి) జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బసవేశ్వర చిత్రపటానికి అదనపు కలెక్టర్ లు, అధికారులతో కలిసి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. పలువురు అధికారులు మాట్లాడుతూ, నాటి కాలంలోనే సమాజంలో అసమానతలను తొలగించి, సమానత్వాన్ని సాధించేందుకు బసవేశ్వర మహారాజ్ ఎంతగానో కృషి చేశారని తెలిపారు. మహిళల హక్కుల కోసం, మహిళ వివక్షత నిర్మూలన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి బసవేశ్వర మహారాజ్ అని పేర్కొన్నారు.

# హిందువుల ఐక్యతను ప్రపంచానికి తెలపడానికి ప్రతి హిందువు కదలి కదలాలి

## హనుమాన్ చాలీసా పారాయణ కర్త, అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంఘం ప్రవీణ్ పవన్ దాస్-వైభవంగా వీరపట్నం నగర్ భగత్ సింగ్ బస్తీ హిందూ సమ్మేళనం



ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 20: వీరపట్నం నగర్ భగత్ సింగ్ బస్తీ వేదికగా అంగరంగ వైభవంగా హిందూ సమ్మేళనం ఆదివారం రాత్రి మహంకాళి ఆలయం వద్ద హిందూ సమ్మేళన కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్ హిందూ సమ్మేళనం కమిటీ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమాన్ చాలీసా పారాయణ కర్త, అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంఘం ప్రవీణ్ పవన్ దాస్ హాజరయ్యారు. వక్తలుగా భాగ్యనగర్ విభాగ్ కుటుంబ ప్రబోధన్ ప్రముఖ్ చవ్వా మహేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ సంధ్య లు వ్యవహరించారు. మొదట శ్రీ లక్ష్మీ పూజ నిర్వహించి అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ప్రవీణ్ పవన్ దాస్ ప్రసంగిస్తూ... హిందూ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పవలసిన సమయం ఆసన్నమైందని నేడు హిందూ మతంపై, సనాతన ధర్మంపై అనేక దాడులు జరుగుతున్నాయని వీటిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి హిందువులందరూ తమ ఐక్యతను సమాజానికి తెలియపరచాలన్నారు. సనాతనం ధర్మం నిత్య నూతనమైనది, స్థిర పురాతనమైనది. సనాతన ధర్మం అంటే ప్రతి స్త్రీలో మాతృమూర్తిని చూసేవాడు, ఇతరుల సొమ్మును చెత్త తో సమానంగా చూసేవాడు, ప్రతి ప్రాణిలో కూడా భగవంతుడు ఉన్నాడు అని నమ్మేదే సనాతన ధర్మం అని తెలిపారు. చవ్వా మహేష్ మాట్లాడుతూ... "తల్లి వడే మొదటి బడి" అన్నారు పెద్దలు, కుటుంబ వ్యవస్థని కాపాడడానికి ధర్మం రక్షించడానికి తల్లిదండ్రులు తమ పిల్లలకు సనాతన ధర్మ ప్రాముఖ్యతను చిన్ననాటి నుండే తెలపాలన్నారు. వైదేహి కౌసల్యము కమిటీ మెంబర్, వ్యాకరణాచార్య డాక్టర్. విద్యా శ్రీ మాట్లాడుతూ... హిందూ సమ్మేళనం ముఖ్య ఉద్దేశం భారతీయ జాతి విలువలను రక్షించడం, విలువలను కాపాడడం, డబ్బు సంపాదించడం గొప్ప విషయం కాదని కుటుంబాన్ని సంపాదించడం గొప్ప విషయం అన్నారు. ధర్మాన్ని కాపాడడానికి సంఘంలో పంచ పరివర్తన నియమాలు సామాజిక సమరసత, కుటుంబ ప్రబోధన్, స్వదేశీ, పర్యావరణం, పౌరవిధులు పాటించాలని తెలిపారు. సమాజంలో అందరితో కలిసి మెలిసి ఉండడం, ఎదుటివారిని గౌరవించడం, మన పండుగలను కూడా ఎదుటివారు గౌరవించే విధంగా ఉండడం, ఎదుటివారిని ఒప్పించగలగడం, ఎదుటివారి ఆపదలకు స్పందించి సహాయం అందించడం ఇలాంటి పద్ధతులు పాటించడం వల్ల ధర్మం బలపడుతుందన్నారు. కూచిపూడి అశ్విని బృందం, భరతనాట్యం శ్రీమంజరి బృందం, కొరియోగ్రాఫర్ సత్య బృందం సాంస్కృతిక నాట్య ప్రదర్శన కార్యక్రమంలో చిన్నారులు తమ ప్రదర్శనతో ప్రజలను ఆకట్టుకున్నారు. నాట్య ప్రదర్శన చేసిన చిన్నారులను, గురువులకు బహుమతులు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ నగర్ హిందూ సమ్మేళనం కమిటీ ప్రధాన కార్యదర్శి ఆముదల సందీప్, ఉపాధ్యక్షులు జిలమోని మహేందర్, సురమోని సత్యనారాయణ, హనుమంతు సుదర్శన్, బోల్ల మహేందర్, కార్యదర్శులు బోల్ల గణేష్, గుంటి మనోజ్, కోశాధికారి మాదాసు శ్రీరాములు, కమిటీ సభ్యులు మాదాసు శ్రీకాంత్, జోర్రిగల అశోక్, జెనిగె శ్రీనివాస్, కాలే రాజు, జోర్రిగల యాదగిరి, స్థానిక కౌన్సిలర్ మంద జయ మహేష్, శెట్టి శివకుమార్, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కస్తూర్బా స్కూలు భవన నిర్మాణ శంకుస్థాపన చేసిన డాక్టర్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజాదర్బార్)నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నాగనూలు గ్రామంలో కస్తూర్బా పాఠశాల భవన నిర్మాణ శంకుస్థాపన. చేసిన ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అనంతరం విద్యార్థులతో మమేకమై, పాఠశాలలో అందిస్తున్న భోజన నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం అందిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, మంచి విద్యతోనే భవిష్యత్తు నిర్మాణం సాధ్యమవుతుందని, ప్రతీ విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృషి చేస్తే విజయాన్ని సాధించగలరని తెలిపారు. గురువులను గౌరవిస్తూ, కష్టపడి చదివితే సమాజంలో మంచిస్థానంసంపాదించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఇఓ రమేష్ కుమార్ ,మునిసిపల్ వైస్



చైర్మన్ బాదం రమేష్,టౌన్ ప్రెసిడెంట్ జక్కా రాజు ,కౌన్సిలర్స్ వసంత సంతోష్ గౌడ్ ,నరసింహా రెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి జీవితంలో యోగ భాగస్వామ్యం కావాలి

## - పటాన్ చెరు గూడెం మహిపాల్ రెడ్డి - పటాన్ చెరులో ప్రారంభంమైన ఉచిత మెగా యోగ ఆరోగ్య శిబిరం





పటాన్ చెరు, ఏప్రిల్ 20, (ప్రజాదర్బార్): నేటి వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యం పరిరక్షణకు యోగ అత్యంత అవసరమని.... ప్రతి ఒక్కరి జీవితంలో భాగస్వామ్యం కావాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని పీవీ నరసింహా రావు ఆడిటోరియంలో పతంజలి యోగా సమితి, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారం రోజుల ఉచిత మెగా యోగ, ఆరోగ్య శిబిరాన్ని సోమవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా మానసిక ప్రశాంతతను కూడా కలిగించే యోగను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.ప్రతి రోజూ కొద్ది సేపు యోగాసనాలు, ప్రాణాయామం చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి, శరీరానికి నూతన శక్తి లభిస్తుందని అన్నారు. ప్రధానంగా ఉద్యోగస్తులు, విద్యార్థులు, గృహిణులు యోగను అలవాటు చేసుకుంటే ఆరోగ్య సమస్యలు తగ్గే అవకాశముందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రజలకు యోగా పైన అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో సొంత నిధులతో ఉచిత యోగా శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగ కీలకమని, ప్రతి ఒక్కరూ దీనిని రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. వారం రోజుల పాటు జరగనున్న యోగ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పతంజలి యోగా సమితి రాష్ట్ర అధ్యక్షుడు శివుడు, నరసింహ, యోగా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల కబ్జాలను అరికట్టండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్,20,కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం సర్వే నంబర్ 326,307 లో ఉన్న ప్రభుత్వ భూమిని బస్సు టెర్మినాల్ కోసం,కేంద్రియ విద్యాలయం కోసం,పోలీస్ క్యాంపు కోసం కేటాయించామని ప్రభుత్వం చెపుతుంటే,పత్రికలో వస్తున్నపటికి గతంలో హైడ్రా వచ్చి కూల్చినప్పటికి మళ్ళీ అదే స్థలంలో నిర్మాణాలు సాగుతున్నాయని కావున వెంటనే ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో సిపిఐ జిల్లా నాయకత్వం జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాజులరామారంలోని ప్రభుత్వ భూమిలో గత సంవత్సరంలో హైడ్రా కూల్చి వేసినప్పుడు కొంతకాలం కబ్జాలు ఆగిపోయినప్పటికీ మళ్లీ ఇప్పుడు మొదలయ్యాయని ఈ విషయాలను ఎప్పటికప్పుడు సిపిఐ నాయకత్వం మరియు పత్రికలు స్థానిక రెవెన్యూ అధికారులకు తెలియజేస్తున్నప్పటికీ ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల గతంలో హైడ్రా కూల్చి వేసినప్పుడు ఏ విధంగా అయితే ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు చెడ్డ పేరు వచ్చిందో,పేద ప్రజలు ఇబ్బంది పడ్డారో అదే సంఘటన మరోసారి పునరావృతమయ్యే అవకాశం ఉంది కాబట్టి అలాంటి సంఘటనలు జరగకుండా పేద ప్రజలు మోసపోకుండా ప్రభుత్వ భూమిని కాపాడడానికి గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి ని కోరారు అధికారులు సెలవుల్లో ఉన్నప్పుడు మరియు అధికారులు మారినప్పుడు ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని కావున కబ్జాదారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సాయిల్ గౌడ్ మండల కార్యదర్శిలు నరేంద్ర ప్రసాద్,రాములు , కృష్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు తలపెడితే రాస్తా రోకో చేస్తా

## ...అధికారులకు ఎమ్మెల్యే రామారావు పటేల్ హెచ్చరిక

లోకేశ్వరం ఏప్రిల్ 20 (ప్రజా దర్బార్)ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులు పెడితే సహించేది లేదని కొనుగోలు ప్రారంభించాక సౌకర్యాల లేమి పేరుతో కొనుగోలు ఎందుకు ఆపుతున్నారంటూ అధికారుల తీరుపై ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోమవారం లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించగా, రైతులు పలు సమస్యలు విన్నవించడంతో సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడారు. ట్రాన్స్ పోర్ట్ ప్రాబ్లమ్ ఉందని, సంచులు లేవని జాప్యం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. గతంలో 10 సంవత్సరాల పాలనలో కొనుగోలు కేంద్రాల ద్వారా అనేక దోపిడీ జరిగిందని, రైస్ మిల్లర్లు దోచుకున్నారని, ఇక కోత పేరుతో వేధిస్తే ఊరుకునేదే లేదని, రైస్ మిల్లర్ల నాటకాలు ఇక చెల్లవన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన రెండు, మూడు రోజుల్లోనే పంట కొనుగోళ్లను చేపట్టాలని అధికారులను కోరారు. లేనియెడల తానే రైతులతో కలిసి స్వయంగా జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తానని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ గ్రామ సర్పంచ్ దగిడే జయలలిత భోజన్న, ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి,మండల వ్యవసాయ అధికారి గిరిరాజ్, నాయకులు మెండె శ్రీధర్, మహేందర్ రెడ్డి, ఐకేపీ సిబ్బంది మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవకు జాతీయ స్థాయిలో గుర్తింపు..!

## మిర్జాపూర్ గ్రామానికి చెందిన మహేందర్ కు నేషనల్ అంబేద్కర్ అవార్డు..!!

హుస్నాబాద్, ఏప్రిల్ 20 (ప్రజాదర్బార్) హుస్నాబాద్ మండలం, మీర్జాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, రచయిత వేల్పుల మహేందర్ కు ప్రతిష్టాత్మకమైన డా. బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు ను అందుకున్నారు. సమాజంలో సామాజిక చైతన్యం కలిగించే వ్యాసాలు, రచనలు చేస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో ఆయన చేస్తున్న విశిష్ట కృషిని గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ ఈ అవార్డుకు ఎంపిక చేసి ప్రదానం చేసినట్లు అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తెలిపారు. ఏప్రిల్ 19న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన బహుజన సాహిత్య అకాడమీ 9వ తెలంగాణ స్టేట్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ అవార్డును మహేందర్ కి అందజేశారు. సమాజ అభివృద్ధి, చైతన్యానికి ఆయన చేస్తున్న సేవలకు ఇది గొప్ప గుర్తింపుగా నిలిచింది. వేల్పుల మహేందర్ పత్రికలలో సామాజిక, విద్యా, రాజకీయ అంశాలపై వ్యాసాలు రచిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయన ఆలోచనలు సమాజంలోని వివిధ వర్గాల ప్రజలను చైతన్యవంతులను




చేస్తూ, సమాజ మార్పుకు దోహదపడుతున్నాయి. ప్రస్తుతం ఆయన సిద్దిపేట జిల్లా పొన్నాల ఇందూర్ క్యాంపస్‌లోని కింగ్‌స్టన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో అధ్యాపకుడిగా సేవలందిస్తున్నారు. విద్యా రంగంలో ఆయనకు ఉన్న నైపుణ్యం విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తోంది. మహేందర్ ఉన్నత విద్యలను అభ్యసించి, జ్ఞానం ద్వారా సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. వివిధ సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ యువతకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు.

# వ్యవసాయ మార్కెట్లో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపించాలి..!

## - రైతులను నిలువు దోపిడి చేస్తున్న ట్రేడర్ వ్యాపారస్తులు..!- హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ ఎదుట రైతుల ఆందోళన..!!-పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి

హుస్నాబాద్, ఏప్రిల్ 20 (ప్రజాదర్బార్) వ్యవసాయ మార్కెట్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని కోరుతూ హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ ఎదుట రైతులు ఆందోళన చేశారు.రైతులకు మద్దతుగా బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పశ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్లో హుస్నాబాద్, అక్కన్నపేట మండలం లో మొక్కజొన్నలు కొనుగోలు చేసే ప్రైవేటు ట్రేడర్లు రైతుల వద్ద 16వందల నుండి 17 వందల కే కొనుగోలు చేసి బినామీ లేదా పెద్ద వ్యవసాయ భూములు ఉన్న రైతుల పేరిట మొక్కజొన్న వ్యవసాయం సాగు చేయకున్న, ఒకవేళ వారికున్న పదేకరాలలో 2,3, ఎకరాలు మొక్కజొన్న వేసి మొత్తం మొక్కజొన్న వేసినట్టు నమోదు చేస్తూ వ్యాపారస్తులకు సహకరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని ఆయన అన్నారు.కొందరు అధికారుల,రైతుల సహకారంతో ప్రైవేటు ట్రేడర్లు అధిక లాభం కొరకు వ్యవసాయ మార్కెట్లో అమ్ముకుంటున్నారని ఆయన ఆరోపించారు అదేవిధంగా హుస్నాబాద్ పట్టణంలో వ్యవసాయం మార్కెట్లో ఇప్పుడున్న పరిస్థితులలో మంత్రి పొన్నం ప్రభాకర్ యుద్ధ ప్రాతిపదికన వచ్చే సంవత్సరం నాటికి 50 ఎకరాల విస్తీర్ణంలో కొత్త వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయాలని బీఎస్పీ పార్టీ పక్షాన కోరడం జరుగుతుందని,అకాల వర్షాలతో రైతులు దారుణంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉ





ందని, మొక్కజొన్న, వరి దాన్యం పట్టాలంటే ధాన్యం వడబోత యంత్రాలు పనిచేయకపోవడం చాలా దారుణమైన విషయమని ఎన్నో సమస్యలతో ఇబ్బంది పడుతున్న రైతుల బాధను అర్థం చేసుకుని, వ్యాపారస్తుల దోపిడిపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పొద్దు తిరుగుడు పంటను కొనుగోలు చేయాలి

## సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్

బెజ్జంకి,ఏప్రిల్ 20(ప్రజాదర్బార్): పొద్దు తిరుగుడు పంటను కొనుగోలు చేయాలనీ సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ అన్నారు.మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో మండల సీపీఎం పార్టీ పర్యటించడం జరిగింది.ఈ సందర్బంగా సీపీఎం కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ పొద్దుతిరుగుడు పంట కొనుగోళు నిలిపివేయడం సరికాదని ఆయన అన్నారు. నిలిపివేతతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. మండలంలోని గ్రామాల రైతులు పొద్దు తిరుగుడు పంటను అధిక సాగు చేశారని అన్నారు.



## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం:ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



ప్రజాదర్బార్, కరీంనగర్ : తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. సోమవారం గంగాధర మండలం మధురానగర్ లో హాక నిర్వాహకుడు జాగిరపు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హాక ఫార్మర్స్ సర్వీస్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీసీఎంఎస్, రైతు సేవా కేంద్రాల మాదిరిగానే హాక సర్వీస్ సెంటర్లో కూడా వ్యవసాయ సేవలు అందుతాయని తెలిపారు. రైతులు హాక సర్వీస్ సెంటర్లను వినియోగించుకొని వ్యవసాయ సేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, సర్పంచ్లు,కాదరి రేణుక కనుకయ్య,వేముల భాస్కర్,రెండ్ల శ్రీనివాస్,బాస వేణి శ్రీనివాస్,తూం రాజు, సత్తు కనుకయ్య, సాగి అజయ్ రావు,మేర్గ కొండయ్య, ప్రేమ్ కుమార్, మంత్రి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



ప్రజాదర్బార్, కరీంనగర్ : తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. సోమవారం గంగాధర మండలం మధురానగర్ లో హాక నిర్వాహకుడు జాగిరపు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హాక ఫార్మర్స్ సర్వీస్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ డీసీఎంఎస్, రైతు సేవా కేంద్రాల మాదిరిగానే హాక సర్వీస్ సెంటర్లో కూడా వ్యవసాయ సేవలు అందుతాయని తెలిపారు. రైతులు హాక సర్వీస్ సెంటర్లను వినియోగించుకొని వ్యవసాయ సేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, సర్పంచ్లు,కాదరి రేణుక కనుకయ్య,వేముల భాస్కర్,రెండ్ల శ్రీనివాస్,బాస వేణి శ్రీనివాస్,తూం రాజు, సత్తు కనుకయ్య, సాగి అజయ్ రావు,మేర్గ ప్రేమ్ కుమార్, మంత్రి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## హమ్మయ్య...తీరనున్న కోతుల బెడద



నిర్మల్, ఏప్రిల్ 20(ప్రజాదర్బార్, ప్రతినిధి)హమ్మయ్య కోతుల బెడద తీరనుంది...కొన్నేళ్లుగా వేధిస్తున్న కోతుల సమస్యకు పరిష్కారం కనిపిస్తుంది...మున్సిపల్ ఎన్నికల ముందు నిర్మల్ పట్టణ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య, వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తిలు కోతుల నియంత్రణకు శ్రీకారం చుట్టారు. దీంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇచ్చిన మాట ప్రకారం కోతులను పట్టి కావ్వాల్ అటవీ ప్రాంతంలో వదిలేసే పనులు ప్రారంభించారు. కోతులు పట్టేవారిని పిలిపించి వాటిని పట్టి వాటిపై రంగులు చల్లి అటవీ ప్రాంతానికి తరలించనున్నారు. కోతులు పట్టేవారు వాటిని పట్టణ శివారులో, దగ్గరలో వదిలేస్తే గుర్తుపట్టే విదంగా ఉండేందుకు కోతులపై ఈ రంగులు చల్లుతున్నారు. ఈ కోతుల పట్టివేత కార్యక్రమం కొనసాగుతుందని అతి తొందరలోనే పట్టణ ప్రజలకు కోతుల సమస్య తీరనుందని వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి తెలిపారు.

## కల్మషం లేని వారు దేవుళ్ళతో సమానం.

ఏప్రిల్ 20:(ప్రజా దర్బార్) చిలుకూరు మండల పరిధిలో ఐదు సంవత్సరముల లోపు బాలలు కల్మషం లేని వారని దేవుళ్ళ తొ సమానం అని చిలుకూరు అంగన్వాడీ కేంద్రం 4 నందు జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి జి నరసింహారెడ్డి అన్నారు. నేటి ఈ స్ఫూర్తితో భవిష్యత్తు అంతా బంగారు బాట కావాలని మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సిరికొండ కవిత, ఆయా పుల్లమ్మ బాల బాలికలు వారి తల్లులు పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు.




## నేటి సమాజంలో అంతరించిపోతున్న

# ఆత్మీయ అనుబంధాలు



డాక్టర్ బొద్దుల రామచంద్రము
ఎం ఏ , ఎం ఫిల్ ,
పి హెచ్ డి
సైకాలాజీ

కామారెడ్డి , ఏప్రిల్ 20 ( ప్రజా దర్బార్ ) భారతదేశంలో సంస్కృతి సంప్రదాయాలు విలువలతో కూడుకున్న కుటుంబమే పునాది. నాడు సమాజం లోని కుటుంబాలు కలిసి కట్టుగా వుండేవారు. నేడు సమాజంలో రోజు రోజుకు ఆత్మీయ అనుబంధాలు అంతరించి పోతున్నాయి. ఒకే కుటుంబంలో తల్లి, తండ్రి, మామ, అత్త , కొడుకులు, కోడండ్లు, అల్లుండ్లు, మేనత్త, మేన మామ, ఇంకెందరో కలసి ఉండేవారు. దూరపు చుట్టాలు మిత్రులు అందరు కలసి ఆనందోత్సాహాల మధ్య పండుగలు పబ్బాలు జరుపు కొనేవారు. నాటి జీవన విధానం ప్రకృతి వ్యవసా యం, కులవృత్తులు ముఖ్యంగా వారి జీవన విధానం, వస్తువులు ఇచ్చి పుచ్చుకునే పద్ధతి కూరగాయలు పండ్లు ఫలాలు పండించేవారు. పాడి పంటలు నిండుగా ఉండేవి. ఇక పశు సంపద చాలా ఉండేది. ఇంటికి వచ్చిన బంధువులను పెధలను అతిథి దేవోభవ అని గౌరవించే వారు. ఇంటికి పెద్దలు బాధ్యతతో మెదిలే వారు. కట్టుబాట్లు ప్రేమలు, అప్యాయ తలు మరియు ఆర్థిక సౌలభ్యం. ధనదాన్య వనరులను సద్వినియోగం చేసుకునే వారు. పెళ్లిళ్లు దగ్గరి సంబంధాలు చేసుకునేవారు. కష్ట సుఖాలు కలిసి పంచుకు నే వారు. ముసలివాళ్ళు ( వృద్ధులు) వయసు వాళ్ళు , పిల్లలతో అందరు ఎంతో ప్రేమగా ఉత్సాహంగా ఉండేవారు. నమ్మ కాలు , ఆచార వ్యవహారాలు , దేవుళ్లు, పండుగలను అందరూ కలిసి రకరకాల పిండి వంటలతో జరుపు కునే వాళ్లు, కులవృత్తులు సాంస్కృతిక జీవనం సాగించే వారు. ఉమ్మడి కుటుంబాలు వుండేవి, డబ్బు సమస్యలు ఉన్నా ఐక్యంగా వుండేవారు, సమస్యలు వున్న పెద్దలు సమన్వయంగా సాదించేవారు. ఇంటికి వచ్చే కొత్త అల్లుడు గాని కోడలు గాని ఉమ్మడి కుటుంబంలో అందరితో సరదాగా కలిసి పోయేవారు. కుటుంబాలు భయం భక్తి పరువు మర్యాదలతో గడిపేవారు. గ్రామాలు పిల్ల పాపలతో ప్రేమ బంధాలతో పెద్దల భాద్యతలతో ఆనందమయ జీవితాలు గడిపారు. ఉమ్మడి కుటుంబాలున్న ఇండ్లు దేవాలయాలుగా వుండేవి. నాడు పిల్లలు వివిధ రక రకాల ఆట పాటలతో అల్లరిగా కలసి కట్టుగా ఆడుకునేవారు. పిల్లలు చెడుగుడు, తాడు బొంగరం , పతంగులు సంక్రాంతికి, తొక్కుడు బిళ్ళ , దాగుడు మూతలు, తాడు లాగడము కుస్తీలు ఖోఖో గిల్లిదండ ఈత ఏడురాళ్ళ ఆట చదరంగం, గిల్లిధండ, తోపుడు బిళ్ళ గవ్వల ఆట అష్టా చెమ్మ , వామన గుంతాలి వైకుంఠపాళీ కప్పతల్లిఆట ,పులిజుధం ,నేలాబండ ,వీధినాటకాలు,తోలు బొమ్మలాట బుర్రకథలు సర్కారు బడుల్లో విద్యా బోధన, క్రమ శిక్షణ తప్పితే దెబ్బలు, ఇంట్లోను బడిలోను తప్పక పోవును. ఆనాటి ఆటలు శరీరానికి వ్యాయా మం కలిగిన్చేవి. ఆరోగ్యాన్ని ఇచ్చైది, పండగలు పంటల పద్ధతులు జానపద కళలు పూర్వీకుల జీవన శైలి సామూహిక సహకారం అన్యోన్నత ఒకరికి ఒకరు సహకరించడం వారి జీవన శైలి ఆప్యాయతకు అనురాగానికి ఆనందానికి పల్లెలే పట్టుగొమ్మలు. మకర సంక్రాంతి పండుగకు ధాన్యరాసులు ఇల్లు చేరేవి. పిండి వంటలతో రైతున్నల సంబురాలు, ముగ్గుల ముంగిళ్ళు గంగిరెద్దుల విన్యా సాలు , హరిదాసుల పాటలు ప్రకృతిలో మమేకమయ్యే జీవనశైలి సంతోషాలు నిండుగా వుండేవి, గ్రామాలు సంతోషాలు వెళ్ళి విరిసేవి. పల్లెటూర్లే పట్టు కొమ్మలుగా ఉండేవి. తాటి ఈత కల్లు తాగుతూ వనభోజనాలు బంధువులు కలిసి భోజనాలు ఆరగించేవారు.

నేడు కుటుంబం సమాజం :

నేడు సమాజంలో ప్రతీ ఒకరు స్వేచ్ఛగా బ్రతకాలని పల్లెల నుండి పట్టణాలకు వలస వెళ్ళుతున్నారు. బ్రతుకు తెరువు కోసం ఉద్యోగాలు ధన సంపాదన విద్యార్జన కోసం పట్టణా లలో జీవనం సాగిస్తున్నారు. ఆధునిక జీవనంలో పట్టణ విలాసం, సౌకర్యవంతమైన సౌలభ్యం కొరకు గ్రామాలు వదిలి పోతున్నారు. కావల్సిన సౌకార్యాలు పట్టణాలలో విరివిగా లభ్యమౌతుంది. ఎన్నో అంతస్తుల మేడలు మిద్దెలు , పట్నవాసం సంస్కృతి. డబ్బు కోసం పరుగులు పెట్టే ఇంటి పెద్దలు, భాద్యత లు మరచిన భార్య, పెద్దలు, తల్లిదండ్రులను గౌరవించలేని పిల్లలు సఖ్య తలు లేని అన్నదమ్ములు , అక్కచెల్లెంద్రు ఓర్వలేని బంధువులు. మంచిని చెప్పే వాళ్ళు లేరు. మరియు వినేవాళ్ళు లేరు. నేటి యువతకు భక్తి లేదు భయం లేదు అంత నటన మోసంతో కూడిన ప్రవర్తన ఇదే బ్రతుకు జీవితం అని సంతోషపడుట మంచి చెడును గురించి చెప్పడానికి పెద్దలు చెబుతున్నా మాటలు వినడానికి కుటుంబంలో కలిసి లేకపోవటం కారణంగా ఒకరికి ఒకరు దూరం అవుతున్నారు. రోజు రోజుకు సమాజంలో ఆత్మీయ అనుబంధాలు అంతరించి పోతున్నాయి. ఉమ్మడి కుటుంబాలు దేవాలయాల్లాగా వుండేవి. పెండ్లిలు కాగానే వేరు కాపురం పెట్టేస్తున్నారు. ఒకరి ఒకరు పట్టించుకోవ డం లేదు. పిల్లలు బాగా చదవాలని వారి భవిష్యత్తు కోసం పట్టణాలకు , అమెరికా లాంటి దేశాలకు పంపుతున్నారు. లక్షలు ఖర్చుపెట్టి జీవితాలను తాకట్టుపెట్టి. తరువాత వారి పెండ్లిలు చేసి తిరిగి అమెరికాకు పంపుతున్నారు. చూసేవారు లేక చివరికి ఒంటరిగా భార్యాభర్తలు మిగిలి పోతున్నారు. అమెరికా లాంటి దేశాలకు వెల్లినవారు తిరిగిరాక ఇక్కడ చూసే వాళ్ళు లేక కష్టాలు కొని తెచ్చుకుంటున్నారు. ప్రేమలు తగ్గి తల్లిదండ్రులను అనాధ ఆశ్రమాలలో వదిలి వేస్తున్నా రు . అస్తుల కోసం అన్నదమ్ములు అక్కా చెల్లెంద్రు పొట్లాడు కుంటున్నారు ఎంతకైనా తేగించి ఆస్తుల కోసం హత్యలు చేస్తున్నారు. కోర్టు మెట్లు ఎక్కుతున్నారు . నేటి ప్రజలకు ఆప్తులు ఎవరు బంధువులు ఎవరో తెలుసు కోలేక పోతున్నారు. పిల్లలు పుట్టగానే పుట్టిన రోజు పండగలు తల్లిదండ్రులు చాలా ఉత్సాహంగా జరుపుతారు. కానీ పిల్లలు పెరిగిన కొద్ది అవసరాలు , సమస్యలు పెరుగుతాయి. అస్థులు కరిగి పోతాయి, తరువాత పిల్లల పెళ్లిళ్లు రకారకాల పండుగలు బంధువులు రాక పోకలు ఆడంబరాలు ఖర్చులు. ఎవరికీ వారు కలిసి ఉండలేక చిన్న కుటుంబా లుగా ఏర్పడి, కుటుంబ బంధాలలో ఉండలేక , పిల్లలు ఉద్యోగా లకై విదేశాలు వెళ్లి అక్కడే స్థిరమై ఉంటున్నారు. చివరికి ఇంట్లో వయసు పైబడి తల్లిదండ్రులు ( భార్యా భర్తలు) అనారొగ్యాలతో తమ బాధలను ఎవరికి చెప్పుకోలేక కన్నీరు కార్చుతు ఒంటరి జీవితం గడుపుతున్నారు. ఇదే ఈనాటి జీవితం. ఉమ్మడి కుటుంబాలు ఇప్పుడు దాదాపుగా కనుమరుగవు తున్నాయి. పిల్లల భవిష్యత్తు కోసం సంపాదనలో తల్లిదండ్రులు, జీవితాలతో సతమతం అవుతున్నారు. తల్లిదండ్రు లకు పిల్లలకు మధ్య ప్రేమ అనుబంధాలు రోజు రోజుకు తగ్గి పోతున్నా యి. అశాంతి ప్రబలిపో తుంది, ఒంటరిత నం పెరిగిపోయింది. ఈ రోజుల్లో ఉద్యోగాలు స్థిరంగా లేవు. వ్యాపారాలు పెట్టు బడులతో రిస్క్ లో ఉన్నాయి. వున్నంతలో సర్దుకోవాలి. డబ్బును చూసి వాడుకో వాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పిల్లలు, పెరిగిపోతున్న అభివృద్ధితో సెల్ ఫోన్లు, టీవీ , కంప్యూటర్ మొదలగు నూతన పరికరాలతో రకరకాల వ్యసనాలకు బానిస అవుతున్నారు. మద్యం ,మత్తు పదార్థాలు గంజాయి జూదం, బెట్టింగ్ లాంటి వ్యసనాలకు బానిస లుగా మారిపోయి జీవితా లను నాశనం చేసుకుంటు న్నారు. విలువలు మంచి తనం అడుగంటి పోయి నాయి. నేటి సమాజంలో వన భోజనాల కోసం రిసార్టులో ప్రవేశాలు చేసు కొని సంతోషాలు గడుపు తున్నారు. కన్నవారి ప్రేమమమత అనురాగాల అనుబంధం, గుర్తించలేని సంతానం, ఆత్మీయ స్పర్శ కోసం కన్నవారు వృద్ధాప్యం లో ఎదురు చూస్తున్నారని ఆలోచించేవారు లేరు.

## సిగ్నల్ ఏర్పాటు చేయండి దారి వదలండి - జోనల్ కమిషనర్ కు సాయిజెన్ వినతి -

నాచారం, ఏప్రిల్ 20(ప్రజాదర్బార్) నాచారం ప్రధాన రహదారి లో ఇదివరకు రాఘవేంద్ర నగర్ కు వెళ్లే వారికి అలాగే కార్తికేయ నగర్ వెళ్లే వారికి రోడ్డు మధ్యలో ఒక ఓపెనింగ్ ఉండేను కొన్ని కారణాల వల్ల ఈ ఓపెనింగ్ ను మూసి వేయడం జరిగింది. దారి మూసివేసిన తరువాత రాఘవేంద్ర నగర్ వెళ్లే వారికి ఈఎస్ఐ హాస్పిటల్ వరకు వెళ్లి యూటర్న్ తీసుకోవలసి వస్తున్నది. నాచారం మహంకాళి ఆలయం ముందు ఒక ఓపెనింగ్ ఉన్నది ఇక్కడి నుండి ఈఎస్ఐ హాస్పిటల్ వరకు వెళ్లి యూటర్న్ చేసుకొని రావాలంటే సుమారు ఒకటిన్నర కిలోమీటర్ వెళ్లి రావలసి వస్తున్నది. అందువల్ల చాలా వరకు మహంకాళి గుడి నుండి రాంగ్ రూట్ లో రాఘవేంద్ర నగర్ కు వెళుతున్నారు. వెళ్లే సమయంలో చాలా ఇదివరకు యాక్సిడెంట్లు కూడా అయ్యాయి ట్రాఫిక్ వాళ్ళు చాలా లు కూడా రాస్తున్నారు అయినా కానీ ఎవరు ఈఎస్ఐ వరకు వెళ్లి యూటర్న్ తీసుకోవడం లేదు. రాఘవేంద్ర నగర్ ఒకటే కాలనీ కాకుండా శ్రీ రాఘవేంద్ర నగర్




న్యూ రాఘవేంద్ర నగర్ ఇందిరానగర్ శాంతి గార్డెన్స్ అన్నపూర్ణ కాలనీ సాయి నగర్ కాలనీ వారు అందరు కూడా చాలా వరకు ఒకటిన్నర కిలోమీటర్ దూరం వెళ్లలేక రాంగ్ రూట్లో వస్తున్నారు.

## శ్రీ భసవేశ్వర మహర్షి చరిత్ర భావితరాలకు ఆదర్శం కావాలి :జిల్లా కలెక్టర్: హరిత



ఆసిఫాబాద్ :(ప్రజా దర్బార్) ఏప్రిల్:20 మహర్షి శ్రీ భసవేశ్వరుడి జీవిత చరిత్రను భావితరాల వారికి అందించాలని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అద్వర్యంలో ఏర్పాటు చేసిన మహర్షి శ్రీ భసవేశ్వర జయంతి కార్యక్రమానికి ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్ ఇరుకుల్లా మంగ, గారితో కలిసి కలెక్టర్ హరిత శ్రీ మహర్షి భసవేశ్వర చిత్ర పటానికి పులా మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహర్షి భసవేశ్వరుడు 12 వ శతాబ్దపు గొప్ప భారతీయ తత్వ వేత్త కవి, సంఘ సంస్కర్త లింగాయత్ స్థాపకుడని కలెక్టర్ అన్నారు. సమాజంలో కుల వివక్షత వార్ల బేదాలు లింగ వివక్షకులకు వ్యతిరేకంగా పోరాడిన అభ్యుదయ వాదీ అన్నారు. సమానత్వం ప్రేమ భక్తీ బోదిస్తూ కుల వ్యవస్థ పై తీవ్రంగా పోరాటం చేశారన్నారు. అయనను విశ్వగురు అని కుడా పిలుస్తారని తెలిపారు. అలాంటి మహనీయుల చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకొని భావితరాల వారికి అందించాలన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ‘సంక్షేమ వారాన్ని” సమర్థవంతంగా అమలు చేయాలి

నడిగూడెం, ప్రజా దర్బార్ న్యూస్; ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం నుంచి ఈ నెల 26 వరకు జరిగే , బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, హాస్టల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం హాస్టల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ నిర్వహించాలని అన్నారు. మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారం వ్యవసాయ అధికారి మల్సూర్ తనిఖీ చేశారు. వారం రోజులపాటు జరిగే సంక్షేమ వారంలో విద్యార్థులకు సంబంధించిన అంశాలను ప్రత్యేకంగా గుర్తించాలని అన్నారు. విద్యార్థులకు టాలెంట్ పరీక్షలు, క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సరిపోను టాయిలెట్స్ లేనందున జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఏవో తెలిపారు. ఈ



కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితోపాటు, ఏఈవో నిమ్మ పిచ్చయ్య పాల్గొన్నారు


## సిసి రోడ్డు పనులు ప్రారంభం



ప్రజాదర్బార్, యాచారం, ఏప్రిల్ 20: ఎమ్మెల్యే చొరవతో గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ విలకంటి శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం రోజు నందివనపర్తి గ్రామంలో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (౧+××జ) ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు అని అన్నారు. గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించి, పనుల పురోగతిని సమీక్షించారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు నూకం శ్రీలత – మహేందర్, తెలగమల్ల భవాని – నరేందర్, మూలి రమేష్, సభావత్ హరీశ్వర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్రె శ్రీశైలం, నాయకులు తెలగమల్ల రవీందర్, కొంగరి యాదగిరి, ముచ్చర్ల యాదగిరి, ఎమ్.డి. షాహెద్, గ్రామస్థులు బండి అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న సన్నిధిలో ఘనంగా మహాత్మ బసవేశ్వర జయంతి వేడుకలు

కొమురవెల్లి ఏప్రిల్ 20(ప్రజాదర్బార్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శ్రీ మహాత్మా బసవేశ్వర 893వ జయంతి వేడుకలను కొమురవెల్లి మల్లన్న స్వామి ఆలయం వద్ద అధికారులు అర్చకులతో కలిసి సోమవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా మల్లన్న స్వామి ఆలయంలో మహాగణపతి,మహాత్మ బసవేశ్వరుల పూజ, నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబాత్రయ క్షేత్రం మహా స్వాములు అయినా ఆదిత్య పరాశ్రీ స్వామి పాల్గొన్నారు. రాజగోపురం ముందు ఉన్న మహాత్మ బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్వామి పరాశ్రీ మాట్లాడుతు శ్రీ మహాత్మ బసవేశ్వర జయంతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా కొమురవెల్లి మల్లన్న స్వామి సన్నిధిలో ఈ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.పూజా కార్యక్రమం అనంతరం భక్తులకి ప్రసాద వితరణ చేసి ఆశీర్వాదం అందజేశారు.కార్యక్రమాల్లో ఆలయ ఏఈవో సుదర్శన్, శ్రీనివాస్, సిద్దిపేట వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్,ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్, ఆలయ సిబ్బంది,అర్చకులు,భక్తజనులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గిరిజన గురుకుల సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం..!


హుస్నాబాద్, ఏప్రిల్ 20 (ప్రజాదర్బార్) జిల్లాలోని అన్ని సంక్షేమ విద్యాసంస్థలలో వంట గదులు, మరుగుదొడ్లు, స్టోర్ రూమ్, తరగతి గదులు మరియు వరండాలు, మైదానం చుట్టుపక్కల శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.సోమవారం హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డ గ్రామంలో గల గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ఈ వారం థీమ్ వెల్ఫేర్ వీక్ కార్యాచరణలో జిల్లాలోని అన్ని సంక్షేమ విద్యా సంస్థలలో వంటశాలలు, శానిటేషన్ పై సమగ్ర శుభ్రత, పరిశుభ్రత ప్రమాణాలను ప్రణాళిక ప్రకారం అమలు పరచడం కోసం జిల్లా అదికార యంత్రాంగం నోడల్ అధికారులను నియమించి అన్ని గురుకుల మరియు సంక్షేమ విద్యాసంస్థలను సందర్శింపచేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సంక్షేమ విద్యాసంస్థల్లో శానిటేషన్ డ్రైవ్ గూర్చి అవగాహన కల్పిస్తూ, పగడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శానిటేషన్ డ్రైవ్ లో విద్యార్థులకు మంచి క్రమశిక్షణ తో కూడిన అలవాట్లను అలవర్చుకోవాలని ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గురుకుల ప్రాంగణం మొత్తం కలియ తిరిగారు. వరండా మరుగుదొడ్లు వంటశాలను వెంటనే శుభ్రంగా కడగాలని ఆదేశించారు. వంట గదికి వెళ్లి ఆహారపదార్థాలను తనిఖీ చేశారు. అన్నం, పాలకూర పప్పు, బెండకాయ కర్రీ, రసం లను పరిశీలించగా పాలకూర పప్పు ఇంత పలచగా ఉండకూడదని పచ్చి పులుసు చేసి రసం అని చెప్పడం ఏంటని వంట సిబ్బంది పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ లో పచ్చీపులుసు ఎక్కడుందని ఎందుకు వండారని మండిపడ్డారు. పచ్చీపులుసు పిల్లలకు పెట్టకూడదని తీసెయ్యాలని హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

# దారి తప్పుతున్న యువత దిశ చూపాల్సిన సమాజ బాధ్యత

## అనుకరణకు కాదు, ఆలోచనకు విలువ ఇస్తేనే భవిష్యత్తు వెలుగవుతుంది




జగిత్యాల, ఏప్రిల్20,(ప్రజాదర్బార్) నేటి సమాజంలో యువత పరిస్థితి ఒక విచిత్రమైన మార్పు దశలో ఉంది. విజ్ఞానం, సాంకేతికత, అవకాశాలు పెరుగుతున్న కొద్దీ విలువలు, బాధ్యతలు, ఆత్మపరిశీలన తగ్గిపోతున్నాయని అనిపిస్తోంది. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల ప్రభావం యువత మనస్తత్వాన్ని వేగంగా మార్చేస్తోంది. ప్రతి క్షణం కొత్త ట్రెండ్‌లు, ఆకర్షణీయమైన జీవనశైలులు, తక్షణ ప్రసిద్ధి కోసంచేసేప్రయత్నాలుయువతనుఆకట్టుకుంటున్నాయి. కానీ ఈ ఆకర్షణల వెనుక ఉన్న ప్రమాదాలను గమనించే సహనం, ఆలోచన చాలా మందిలో కనిపించడం లేదు. ఫలితంగా అనుకరణ ఒక అలవాటుగా మారి, ఆలోచన ఒక మర్చిపోయిన విలువగా మారుతోంది. యవ్వనం అంటే ఉత్సాహం, శక్తి, కలలు, లక్ష్యాల సమాహారం. అదే సమయంలో అది అత్యంత సున్నితమైన దశ కూడా. ఈ దశలో తీసుకునే చిన్న నిర్ణయాలు కూడా జీవిత దిశను పూర్తిగా మార్చగలవు. కొందరు యువకులు చట్టవిరుద్ధమైన పనులను సాహసం, ధైర్యం అని భావించి వాటిని ప్రదర్శించడం చూస్తున్నాం. అటువంటి చర్యలను చూసి మరికొందరు యువత ఆలోచించకుండా అనుసరిస్తున్నారు. ఇది కేవలం వ్యక్తిగత సమస్య కాదు, సమాజానికి ఒక హెచ్చరిక. ఎందుకంటే ఒక యువకుడు తప్పుదారి పడితే, అతని కుటుంబం, అతని భవిష్యత్తు మాత్రమే కాదు, సమాజ నిర్మాణం కూడా దెబ్బతింటుంది. అనుకరణకు బదులుగా ఆలోచనకు ప్రాధాన్యం ఇవ్వడం చాలా అవసరం. ప్రతి చర్యకు ముందు ఇది సరైనదా?, ఇది నా భవిష్యత్తుకు మేలు చేస్తుందా? అనే ప్రశ్నలు యువత తమకు తాము వేసుకోవాలి. ఈ స్వీయ పరిశీలనే వారికి సరైన దారిని చూపిస్తుంది. తప్పుడు మార్గాల్లో నడిచే వారిని చూసి ఆకర్షితులవడం సహజం. కానీ ఆ మార్గం చివర ఏముంది అనే దానిపై దృష్టి పెట్టడం మరింత అవసరం. తాత్కాలికంగా కనిపించే గ్లామర్, ఖ్యాతి త్వరలోనే మాయమైపోతాయి. వాటి స్థానంలో ఒంటరితనం, బాధ, అపకీర్తి మాత్రమే మిగులుతాయి.క్రమశిక్షణ అనేది చాలా మంది యువతకు కఠినంగా అనిపించవచ్చు. కానీ నిజానికి అది స్వేచ్ఛకు దారితీసే మార్గం. సమయపాలన, లక్ష్య సాధన, కష్టపడి పనిచేయడం వంటి అలవాట్లు వ్యక్తిని విజయవంతం చేస్తాయి. క్రమబద్ధమైన జీవితం అంటే ఆనందాన్ని కోల్పోవడం కాదు, అది స్థిరమైన ఆనందాన్ని పొందడం. కష్టపడకుండా పొందిన విజయం తాత్కాలికం. కానీ క్రమశిక్షణతో సాధించిన విజయమే శాశ్వతంగా నిలుస్తుంది.ఈ సమస్యను పరిష్కరించడంలో తల్లిదండ్రులు, గురువులు, సమాజం కీలక పాత్ర పోషించాలి. పిల్లలపై నియంత్రణలు విధించడం మాత్రమే సరిపోదు. వారితో స్నేహపూర్వకంగా మాట్లాడటం, వారి ఆలోచనలను అర్థం చేసుకోవడం, సరైన దిశలో ప్రోత్సహించడం అవసరం. గురువులు కేవలం పాఠ్యపుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా, విలువల బోధనకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. సమాజ పెద్దలు యువతకు ఆదర్శంగా




నిలవాలి. మాటల్లో మాత్రమే కాదు, పనుల్లో కూడా విలువలను చూపించాలి.అదే సమయంలో యువత కూడా తమ బాధ్యతను గుర్తించాలి. తమ జీవితానికి తామే నాయకులు కావాలి. ఇతరులు చూపిన దారిని అనుసరించే ముందు అది తమకు ఎంతవరకు ఉపయోగకరమో ఆలోచించాలి. నిజమైన ధైర్యం అంటే తప్పును అనుసరించడం కాదు, తప్పును తిరస్కరించడం. నిజమైన విజయం అంటే సులభంగా వచ్చిన ఖ్యాతి కాదు, కష్టపడి సంపాదించిన గౌరవం.ప్రస్తుత కాలంలో యువతకు అవసరమైనది మార్గదర్శనం మాత్రమే కాదు, మార్పు పట్ల అవగాహన. విలువలపై నిలబడే ధైర్యం, ఆలోచించి నిర్ణయం తీసుకునే సామర్థ్యం. సమాజం యువతకు సరైన దిశ చూపితే, యువత సమాజాన్ని మరింత బలంగా తీర్చిదిద్దగలదు. ఈ రోజు తీసుకునే సరైన నిర్ణయమే రేపటి ప్రకాశవంతమైన భవిష్యత్తుకు పునాది అవుతుంది. యువత తమ శక్తిని సృజనాత్మకతలోకి మార్చి, విలువలతో కూడిన జీవితం గడిపితే, దేశ భవిష్యత్తు మరింత వెలుగొందుతుంది.

# తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ అంశాలకు అత్యధిక ప్రాధాన్యత

## - ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించవద్దు..- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి- నియోజకవర్గస్థాయి అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం



పటాన్ చెరు, ఏప్రిల్ 20, (ప్రజాదర్బార్): ప్రజలకు అత్యంత ఆవశ్యకమైన తాగునీరు సరఫరా, నిరంతర విద్యుత్ పంపిణీ, పారిశుధ్యం అంశంలో అలసత్వం వహించవద్దని.. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షించాలని ఆయా శాఖల ఉన్నత అధికారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. సోమవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో పటాన్ చెరు, అమిన్ పూర్ బల్దియా డిప్యూటీ కమిషనర్లు, ఆయా మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ మాజీ చైర్మన్లు, విద్యుత్, నీటిపారుదల, పిసిబి, జాతీయ రహదారులు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదల, జలమండలి, పరిశ్రమలు, టౌన్ ప్లానింగ్ శాఖల అధికారులతో వివిధ అంశాలపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, నిర్దేశించిన సమయంలో తాగునీరు పంపిణీ చేయాలని సూచించారు. లో వోల్టేజి సమస్యలు తలెత్తకుండా విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఐదు మున్సిపాలిటీలకు మంజూరైన 75 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు అతి త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలోని 9 డివిజన్ల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వంతో చర్చించి మరిన్ని నిధులు కేటాయించబోతున్నట్లు తెలిపారు. అమీన్పూర్ పరిధిలో 23 కోట్ల రూపాయలతో 55 పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. నూతన కాలనీలకు సైతం మంచినీటిని పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని జలమండలి జిఎం శ్రీనివాస్ కు సూచించారు. నూతన పైపులైన్ల ఏర్పాటు కోసం నిధులు కేటాయించాలని ఇప్పటికే జలమండలి ఎండి అశోక్ రెడ్డికి సైతం విన్నవించడం జరిగిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మంచినీటి పంపిణీ అంశంలో జాప్యం జరగకూడదని ఆదేశించారు. బల్దియా పరిధిలోని పార్కుల సుందరీకరణ కోసం 10 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని సంబంధిత అధికారులు తెలిపారు. అభివృద్ధి పనుల అంశంలో విద్యుత్, జలమండలి, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శరవేగంగా జరుగుతున్న పట్టణీకరణ మూలంగా ప్రభుత్వ భూముల లభ్యత అత్యంత ఆవశ్యకమని.. ప్రజా ప్రతినిధులు, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములను పరిశ్రమలకు కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే జిఎంఆర్ ను కోరారు. ఇందుకు భిన్నంగా పరిశ్రమల పేరుతో ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్, పరిశ్రమలకు కేటాయిస్తే ప్రజా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. జిన్నారం మున్సిపల్



పరిధిలోని నల్తూరులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు కొనసాగుతున్నాయని.. అతి త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని 993 సర్వే నెంబర్ లో నవోదయ పాఠశాల ఏర్పాటు కోసం భూమి కేటాయింపు జరిగిందని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. ఇదే సర్వే నంబర్ లో ఎస్టిపి కోసం కేటాయించిన 10 ఎకరాల భూమిని ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా రద్దు చేయాలని కలెక్టర్ ని కోరనున్నట్లు తెలిపారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని అయ్యమ్మ చెరువు కాలుష్య సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఎస్టిఎఫ్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. మున్సిపాలిటీ, జిహెచ్ఎంసి పరిధిలో విలీనమైన గ్రామాలలోని గ్రామ కంఠాల పరిధిలో ఇళ్ల అనుమతుల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ అంశంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కలిసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించకూడదని.. నిధుల కొరత ఉంటే తనను నేరుగా సంప్రదించాలని కోరారు. పటాన్ చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నంగునూరు ఏప్రిల్20 (ప్రజాదర్బార్)రైతులకు మద్దతు ధర కల్పించేందుకు వారి ధ్యానం కొనుగోలు కేంద్రాలను చేస్తోందని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల, ముండ్రాయి, రాజగోపాలపేట, అంక్షాపూర్, గట్ల మల్యాల, రాంపూర్, ఖాత గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుకు మద్దతు ధర అందించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని చెప్పారు. కొనుగోలు కేంద్రాలలో ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2,389 లు కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ. 2,369లు మద్దతు ధర ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఓజాలు, జిడ్డి చామంతి. మయోజు పద్మ, చేర్యాల వాణి, ఏపీఎం శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ డైరెక్టర్లు ఏం. డి. ఇమ్రాన్ అయిలయ్య, రంగు రజిత, రంగారెడ్డి, వ్యవసాయ అధికారి గీత, వ్యవసాయ విస్తరణ అధికారి చైతన్య, సీసీలు శ్రీనివాస్, లింగం, మల్లేశం, సేనాపతి, ప్రేమలత, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, వీవోఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో

# ఆలస్యం చేయకూడదు:జిల్లా కలెక్టర్

నిర్మల్, ఏప్రిల్ 20(ప్రజాదర్బార్, ప్రతినిధి) ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంక్షేమ వారోత్సవాలను పకడ్బందీగా



నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అధికారి సంక్షేమ వసతి గృహాల్లో నిర్వహించే సంక్షేమ వారోత్సవాల్లో పాల్గొనాలని తెలిపారు. అనంతరం ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ డే-2026 కు సంబంధించి వారోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి :ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

కోదాడ,ఏప్రిల్ 20 (ప్రజాదర్బార్): వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని, ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి తెలిపారు.కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ అగ్నిమాపక కేంద్ర ఆవరణలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమము నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో నిప్పు రవ్వలను తేలికగా తీసుకోకూడదని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ముందు జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాలను అరికట్టవచ్చున్నారు. ఏదైనా అగ్ని ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా అక్కడ మొక్కలు నాటి విద్యార్థులు నిర్వహించిన పలు పోటీలలో విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ కృష్ణారెడ్డి స్టేషన్




ఫైర్ ఆఫీసర్ కె. డాక్టర్ బాబు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపాలిటీ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మల్లీశ్వరి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మైహోమ్ భూములంటూ

# ఎస్సీ కాలనీలో భూములకు ఫెన్సింగ్

### గ్రామపంచాయతీ నోటీసులు జారీ

మేళ్లచెరువు :ఏప్రిల్ 20 (ప్రజాదర్బార్) మేళ్లచెరువు గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 874లో గల ప్రభుత్వ భూముల కబ్జా పర్వం మళ్లీ మొదలైంది. మైహోమ్ సిమెంట్స్ పేరు చెప్పి ఆ కంపెనీలో పనిచేస్తున్న కొంతమంది వ్యక్తులు ఈ ఖాళీ భూములకు ఫెన్సింగ్ వేస్తున్నారు. గత వారం రోజుల క్రితమే ప్రభుత్వ భూములు కబ్జా వ్యవహారం గ్రామపంచాయతీ దృష్టికి రావడంతో గ్రామపంచాయతీ అధికారులు మైహోమ్ సిమెంట్ సంస్థకు నోటీసులు జారీ చేశారు. వెంకటేశ్వర కళ్యాణమండపం ఎదురుగా ఉన్న భూముల్లో గతంలో కొంతమంది ఎస్సీలకు ప్రభుత్వం పట్టాల మంజూరు చేస్తుంది. పలువురు కబ్జాలో ఉండి గుడిసెలు నిర్మించుకున్నారు. గతంలో ఈ భూములు మైహోమ్ సిమెంట్ పరిధిలో ఉన్నట్లు అదే కంపెనీలో పనిచేస్తున్న వ్యక్తి దౌర్జన్యం చేసి కొంత భూమిని కబ్జా చేశాడు. కబ్జా చేసిన భూమిలో ఇల్లు నిర్మించాడు. ప్రభుత్వ భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించినటువంటి ఇంటిని గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 59 ద్వారా రెగ్యులరైజ్ చేసుకున్నాడు. అదే తరహాలో ఇప్పుడు కూడా ఈ భూములు తమవెనంటూ మరల దౌర్జన్యం చేస్తున్నారంటే బాధితులు కాబోతున్నారు మైహోమ్ సిమెంట్ సంస్థ పేరు చెప్పి ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ భూములకు ఫెన్సింగ్ వేస్తున్న కబ్జాదారులకు మేళ్లచెరువు గ్రామపంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీసులకు సమాధానం ఇవ్వకుండా కబ్జాదారులు పోలీస్ స్టేషన్కు చేరారు. పోలీస్ స్టేషన్ నుండి ఎస్సీలకు, ఎస్సీలకు మద్దతు తెలిపిన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు పోలీసు అధికారులు ఫోన్ చేసి బెదిరింపులకు దిగుతున్నారు. గ్రామపంచాయతీలో సమస్య పరిష్కరించుకోవాలని అధికారులు చెప్పినప్పటికీ పోలీస్ స్టేషన్ రావాలంటూ దౌర్జన్యానికి దిగుతున్నారు. బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గతంలోని ప్రభుత్వ భూములో కబ్జాలో ఉండి పొజిషన్ సర్టిఫికెట్, ఇంటి పన్ను కలిగిన ఎస్సీ కాలనీవాసులు బాధితులు పోలీసులను, గ్రామపంచాయతీ



అధికారులను ఆశ్రయించారు. కబ్జాదారులపై కేసు నమోదు చేయాలని బాధితులు వాపోతున్నారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలు

మర్కుక్ ఏప్రిల్ 20 ( ప్రజాదర్బార్ )సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలు అంగన్వాడి 2వ, 3వ కేంద్రాలలో అంగన్వాడి టీచర్లు సుజాత, సంతోష ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు నిర్వహించి, ఆదర్శ అంగన్వాడీ కేంద్రాలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మ్యాకల శ్రీనివాస్, దండు కరుణాకర్, రిలయన్స్ బ్లాక్ కోఆర్డినేటర్ భాస్కర్, ఆయాలు శాంత, మమత, ప్రీ స్కూల్ పిల్లలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ వార్తకు స్పందించిన జిల్లా యంత్రాంగం

### - హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ లో వడ్లు కొనే దిక్కులేదు అనే వార్తకు స్పందన
### - ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి
### - హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ హైమావతి


31 YEARS ప్రజాదర్బార్ తెలుగు దినపత్రిక PRAJADARBAR TELUGU DAILY
www.prajadarbar.net
Telangana - 20 Apr 2026 - Page 7

హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్లో వడ్లు కొనే దిక్కు లేదు..?
-- పేరుకుపోయిన వడ్ల రాశులు ఆందోళనలో రైతన్నలు.!

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న దళారులు.

హుస్నాబాద్, ఏప్రిల్ 19 (ప్రజాదర్బార్) హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారం కిందటే హంగు ఆర్భాటలతో పాలకవర్గం ప్రారంభించినప్పటికీ ఇప్పటి వరకు వడ్లు కొనుగోలులో జాప్యం ఎందుకు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అటు వాతావరణ శాఖ హెచ్చరికతో వడగండ్ల వాన భారీ వర్షాల నేపథ్యంలో ప్రమాదం పొంచి ఉన్నదని ఇప్పటికే వర్షాకాలంలో పండించిన పంట వర్షానికి తడిసి మొత్తం వడ్లు కొట్టుకుపోయిన సంఘటన వ్యవసాయ మార్కెట్లో జరిగిందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టం జరగకుండా వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీలో రైతులు కోరారు .ఆరుగాలం కష్టపడి పండించిన పంటను తీసుకొచ్చి వ్యవసాయ మార్కెట్లో ఆరబోస్తే ధాన్యం రాశులు పేరుకుపోయి ఎక్కడ సందు లేకుండా ఉందని కనీసం ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీ చర్యలు తీసుకోకపోవడం కొనుగోలు చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదునుగా చూసుకొని బయట దళారులు ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తూ రైతుల దగ్గర వడ్లను కొనుగోలు చేస్తూ తక్కువ ధరలను చెల్లిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ఇప్పటికైనా ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం వెంటనే స్పందించి వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని ఉస్నాబాద్ ప్రాంత రైతులు కోరుతున్నారు.



**హుస్నాబాద్, ఏప్రిల్ 20 (ప్రజాదర్బార్):** ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురితమైన వార్తకు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ జిల్లా అధికారులు స్పందించి సోమవారం మార్కెట్ యార్డును సందర్శించారు ఈ నెల 20న ప్రజాదర్బార్ పత్రికలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్లో వడ్లు కొనే దిక్కులేదు అనే వార్త ప్రచురితమైంది దీనికి స్పందించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్ మార్కెట్ యార్డును సోమవారం సందర్శించారు. అనంతరం మార్కెట్లో కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యాన్ని వ్యవసాయ క్షేత్రాల వద్ద తేమ శాతం వచ్చే వరకు ఆరబెట్టి తర్వాతనే ప్రభుత్వ వరి ధాన్య కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ హైమావతి జిల్లా రైతులకు



విజ్ఞప్తి చేశారు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీలో మొక్కజొన్న, వరి ధాన్యం ఒకే సారి కొనుగోలు చేయడం వలన కొత్తగా ధాన్యం తీసుకువచ్చే రైతులకు స్థల కొరత ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం అమ్ముకోవాలనుకుంటే మీ యొక్క వ్యవసాయ క్షేత్రాల వద్దనే తేమ శాతం వచ్చే వరకు అరబెట్టుకోవాలని ఈ హుస్నాబాద్ మార్కెట్ సెంటర్ కి తీసుకురావాలని తెలిపారు. హుస్నాబాద్ మార్కెట్ సెంటర్ లో కాకుండా పక్కన గల పోతారం ఎస్, అరెపల్లి ఐకెపి సెంటర్ లో కూడా వరి ధాన్యం అమ్ముకోవచ్చని తెలిపారు. ఈ ఎఫ్ఎసి సెంటర్లో స్థల కొరత ఏర్పడిందనే సమాచారాన్ని గ్రహించి వరి ధాన్యాన్ని వ్యవసాయ క్షేత్రాల వద్దనే అరబెట్టుకొని లేదా ఇతర సెంటర్లలో అమ్ముకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ్మూర్తి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుపతి రెడ్డి, డిసిఎస్ ఓ తనూజ, డిఎం సిఎస్ గోపి కృష్ణ,తహసిల్దార్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బసవేశ్వర జయంతి నిర్వహణ

### -సమానత్వం,న్యాయం బోధనలు నేటికీ మార్గదర్శకం
### -అదనపు కలెక్టర్ వెంకారెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 20:**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బసవేశ్వరుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి హాజరైన రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి,బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వం,న్యాయం వంటి విలువలను ప్రచారం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు .అధికారులు,వివిధ కుల సంఘాల ప్రతినిధులు,నాయకులు బసవేశ్వరుడికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో శాఖాధికారి సాహితీ,గౌడ సంఘ సభ్యులు,ఇతర నాయకులు,సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం

### -రైతులకు గిట్టుబాటు ధర,సకాలంలో చెల్లింపులు చేయాలి
### -భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 20:**వలిగొండ మండలంలోని పహిల్వాన్‌పురం, మాందాపురం ,నాతాళ్ళగూడెం ,అక్కంపల్లి,లింగరాజుపల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించి, ధాన్యం కొనుగోలు,చెల్లింపులు ఆలస్యం లేకుండా జరగాలని అధికారులకు సూచించారు.గతేడాది 3.77 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొంటూ,ఈ సంవత్సరం 4.50 లక్షల మెట్రిక్ టన్నుల



లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు.వడ్లపై క్వింటాల్‌కు ?500 బోనస్ అందిస్తున్నట్లు వెల్లడించారు.కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు,తేమ కొలిచే పరికరాలు సమృద్ధిగా ఉంచాలని,రైతులకు తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.రైతుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు.కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు,ఐకేపీ సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

### -పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలి
### -అదనపు కలెక్టర్ భాస్కరరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 20:**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు ,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి ప్రజల నుంచి వచ్చిన 55 అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ ,ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖలవారీగా రెవెన్యూ 40,మున్సిపాలిటీ 5,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 2,జిల్లా పంచాయతీ 2,జిల్లా విద్యాశాఖ 2,కో-ఆపరేటివ్,ఎస్సీ



కార్పొరేషన్,చేనేత,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు శాఖలకు ఒక్కోటి చొప్పున అర్జీలు వచ్చినట్లు తెలిపారు.కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణ పనులు వేగవంతం చేయాలి

### -మ్యాపింగ్ ప్రక్రియలో సమన్వయం కీలకం
### -రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 20:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కింద చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు.హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.




కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనులను వేగంగా పూర్తి చేసేందుకు ఈఆర్ఓలు, ఏఈఆర్వోలు, బిఎల్ఓలు, సూపర్ వైజర్ లు సమన్వయంతో పనిచేయాలని ఆదేశిం చారు. ప్రక్రియలో ఖచ్చితత్వం,పారదర్శకత పాటించాలని సూచించారు. సమావేశంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి,తహసీల్దార్ జగన్మోహన్ ప్రసాద్,ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం

### -స్వచ్ఛంద సంస్థల సేవలను వినియోగించుకోవాలి
### -డిపో మేనేజర్ మురళీకృష్ణ

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 20:**భువనగిరి పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సీ హెచ్ మురళీకృష్ణ,కౌన్సిలర్ స్వర్ణలత కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,స్వచ్ఛంద సంస్థలు సమాజానికి అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు సోమ కృష్ణమూర్తి,కస్తూరి లక్ష్మీనారాయణ,



సోమ సరస్వతి,వంగపల్లి అంజయ్య స్వామి, చంద్రశేఖర్, చింతపండు రాజు,వాణి,కృష్ణవేణి,రమాదేవి, సామాజిక కార్యకర్తలు కొడారి వెంకటేష్, మాటూరి బాలేశ్వర్,జంపాల అంజయ్య, యాదగిరి గుట్ట డిపో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్,సిబ్బంది వెంకటయ్య,శ్రీధర్, గణేష్,సామాజిక కార్యకర్తలు,ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# కీటక జనిత వ్యాధుల నివారణకు సమన్వయం అవసరం

### -జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో డీఎంహెచ్ఓ సూచన

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 20:**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం మినీ హాల్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది.సమావేశానికి డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం మనోహర్ అధ్యక్షత వహించగా,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కీటక జనిత వ్యాధులను అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రతి శుక్రవారం నిర్వహించే 'డ్రై డే' కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేసి,గ్రామీణ--పట్టణ ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని



తెలిపారు.దోమల లార్వా నివారణకు ఆయిల్ బాల్స్,రసాయనాల వినియోగం పెంచాలని సూచించారు.పాఠశాలలు,వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల నివారణ సాధ్యమని పేర్కొన్నారు .సమావేశంలో డిపిఆర్ఓ నాగిరెడ్డి,జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వంశీకృష్ణతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో పారిశుద్ధ్యం,భోజన నాణ్యతపై దృష్టి

### -సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా కేజిబివి పాఠశాల తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 20:** భువనగిరిలో నిర్వహిస్తున్న ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారోత్సవాల సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు కేజిబివి బాలికల పాఠశాలను సందర్శించారు.పాఠశాల వంటగదులు,పరిసరాల పరిశుభ్రత,ఆహార నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్యార్థులకు అందించే భోజనం శుభ్రంగా,నాణ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వంట పదార్థాల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించా లని,పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్యాన్ని కచ్చితంగా పాటించాలని తెలిపారు .అధికారులు ,ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేసి విద్యా



ప్రమాణాలను పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు వైద్య శిబిరం

### -ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య సేవలు

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 20:** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చౌటుప్పల్ పట్టణంలోని మార్కండేయ ఆలయ ప్రాంగణంలో చేనేత కార్మికులు,వారి కుటుంబ సభ్యుల కోసం వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ముగుదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.అనంతరం డిప్యూటీ డాక్టర్ యశోద మాట్లాడుతూ,అన్ని రకాల చికిత్సలు ఉచితంగా అందిస్తున్నామని,అవసరమైన వారిని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి పంపిస్తున్నామని తెలిపారు.శిబిరంలో సాధారణ,ఆర్థోపెడిక్,కంటి సంబంధిత చికిత్సలు అందించి మొత్తం 205 మందికి వైద్యం



చేశారు.ఆరుగురిని తదుపరి చికిత్స కోసం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వినయ్,డాక్టర్ సుమన్ కళ్యాణ్, ప్రజాప్రతినిధులు,వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా: సర్పంచ్ లక్ష్మి వెంకట్ రెడ్డి

**వేములపల్లి ఏప్రిల్ 20 (ప్రజాదర్బార్):**-వేములపల్లి మండలం బుగ్గ బావి గూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద 20 లక్షల రూపాయల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ, 10 లక్షల రూపాయల వ్యయంతో మహిళ సంగం భవనానికి గ్రామ సర్పంచ్ బుర్రి లక్ష్మీ వెంకట్ రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని అన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, గ్రామ అభివృద్ధికి అహర్నిశల కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ ఉన్నిసా, కార్యదర్శి సబిత, ఉప సర్పంచ్



రేఖ సురేష్, వార్డు మెంబర్లు నాగజ్యోతి రవి, రూప, చంద్రకళ, సుధాకర్ ,కృష్ణమూర్తి, జాన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి ,రవీందర్ రెడ్డి, పుల్లారెడ్డి ,కర్ణాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో సంఘం డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ

### -జిల్లా కలెక్టరేట్‌లో కార్యక్రమం నిర్వహణ

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 20:**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం డైరీ,క్యాలెండర్‌ను అదనపు కలెక్టర్ భాస్కరరావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎన్ శోభారాణి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,టీజీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మందడి ఉపేందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్,ఎంపీడీవో సంఘం అధ్యక్షుడు వై శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# దుమ్ము ధూళిలో వాహనదారులు పట్టించుకోని కాంట్రాక్టర్

- కాంట్రాక్టర్ కు సలాం అంటున్న అధికారులుఅస్తవ్యస్తంగా పనులు
- ఆర్ అండ్ బి అధికారులు ఎక్కడ






**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 20, (ప్రజాదర్బార్ ):**–అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో చేపట్టిన సెంట్రల్ లైటింగ్ మరియు రోడ్డు విస్తరణ పనులు ప్రజలకు సౌకర్యం కలిగించాల్సింది పోయి, శాపంగా మారాయి. పనుల నిర్వహణలో కాంట్రాక్టర్ వహిస్తున్న నిర్లక్ష్యం కారణంగా వాహనదారులు, స్థానిక వ్యాపారులు కంటిమీద కునుకు లేకుండా గడుపుతు న్నారు .దుమ్ము మేఘాల మధ్య ప్రమాదకర ప్రయాణంరోడ్డు విస్తరణలో భాగంగా పోసిన కంకర సరిగ్గా రోలింగ్ చేయకపోవడంతో వాహనాలు వెళుతుంటే రాళ్లు పైకి లేస్తున్నాయి. ముఖ్యంగా భారీ వాహనాలు వెళుతున్నప్పుడు విపరీతమైన దుబ్బ, ధూళి ఆకాశాన్ని తాకుతున్నాయి. దీనివల్ల వెనుక వచ్చే ద్విచక్ర వాహనదారులకు రోడ్డు అస్సలు కనిపించడం లేదు. గాలిలో నిండిపోతున్న ఈ ధూళి కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆరోగ్యంపై తీవ్ర ప్రభావంగాలిలోకి చేరుతున్న సన్నని ధూళి కణాల వల్ల రోడ్డు పక్కన ఉన్న దుకాణదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శ్వాసకోశ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు వాపోతున్నారు. నిబంధనల ప్రకారం పనులు జరిగే చోట రోజూ నీళ్లు చల్లాల్సి ఉన్నా, కాంట్రాక్టర్ ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శలు వస్తున్నాయి అస్తవ్యస్తంగా పనులు ఎక్కడికక్కడ తవ్వి వదిలేసిన గుంతలు, తేలిన కంకర రాళ్లు.నీళ్ల వినియోగం సున్నా ధూళి నివారణకు కనీసం ఒక్కసారి కూడా నీళ్లు చల్లకపోవడం .ప్రమాదాల పొంచి ధూళి కారణంగా దారి కనిపించక వాహనాలు ఒకదానికొకటి ఢీకొనే పరిస్థితి.కాంట్రాక్టర్‌పై చర్యలకు డిమాండ్పనుల జాప్యంపై, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాంట్రాక్టర్ ధోరణి పై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే రోడ్డుపై నీళ్లు చల్లించి, పనులను త్వరగా పూర్తి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు ఆర్ అండ్ బి అధికారులు కనీసం కన్నెత్తి చూడని వైఖరి.




# ఘనంగా బసవేశ్వర 893వ జయంతి వేడుకలు


- బసవేశ్వర ఆలయం నుండి హుగెల్లి చౌరస్తా వరకు భారీ ర్యాలీ
- బసవేశ్వర బోధనలపై ప్రత్యేక ప్రసంగాలు



**జహీరాబాద్ ఏప్రిల్ 20 (ప్రజాదర్బార్)** జహీరాబాద్ పట్టణంలో గల విశ్వ గురువు బసవేశ్వరుడి 893వ జయంతి సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో సోమవారం నాడు భక్తిశ్రద్ధలతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని నాగులు కట్ట బసవేశ్వర మందిర్ నుండి 65 నెంబర్ జాతీయ రహదారి మార్గాన హుగెల్లి బసవేశ్వర విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించా రు. పెద్ద సంఖ్యలో యువత, భక్తులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. సాయంత్రం శోభాయాత్ర అంగరంగ వైభవంగ కొనసాగించారు. పలువురు ప్రముఖులు, వక్తలు పాల్గొని బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగ నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ప్రముఖులు మాట్లాడుతూ బసవేశ్వరుడు 1134వ సంవత్సరంలో వైశాఖ శుద్ధ తదియనాడు జన్మించారని, కర్ణాటక రాష్ట్రంలోని హింగుళేశ్వర భాగవాటి ఆయన జన్మస్థలమని తెలియజేశారు. చిన్ననాటి నుంచే శివభక్తి పట్ల ఆసక్తి పెంచుకుని, కూడల సంగమేశ్వరంలో ఆధ్యాత్మిక సాధనలు చేసినట్లు తెలిపారు. వీరశైవ భక్తి మార్గ ప్రవక్తగా నిలిచిన బసవేశ్వరుడు సమానత్వం కులవివక్ష రహిత సమాజం శివభక్తి వంటి విలువలను ప్రచారం చేశారని వక్తలు వివరించారు. లింగధారణ, రుద్రాక్ష విభూతి పంచాక్షరీ జపం వంటి ఆచారాలను ప్రాముఖ్యంగా పాటించారన్నారు. కులం, జాతి లింగ భేదం లేకుండా ప్రతి ఒక్కరూ సమానులే అనే సందేశాన్ని ఇచ్చారని గుర్తు చేశారు. సత్యం న్యాయం, ధర్మం మార్గంలో నడవాలని బోధించిన మహాను భావుడిగా బసవేశ్వరుడు నిలిచారని పేర్కొంటూ సమ సమాజ స్థాపనకు ఆయన చేసిన కృషిని వక్తలు స్మరించారు. బసవేశ్వరుని సిద్ధాంతాలు సమానత్వ భావన సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషిని ప్రతి ఒక్కరు ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు వివిధ సంఘ నాయకులు సామాజిక కార్యకర్తలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ఉపాధిహామీ కార్మికులకు సౌకర్యాల పంపిణీ

- గాజులపల్లిలో చలివేంద్రం ఏర్పాటు





**దౌల్తాబాద్ ఏప్రిల్ 20(ప్రజాదర్బార్)**దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పంజా స్వామి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ స్వామి మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో గ్రామ ప్రజలు, ప్రయాణికులు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామంలోని ముఖ్య ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి వచ్చింది. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజల సంక్షేమమే తన ముఖ్య లక్ష్యమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపడతామని అన్నారు. ప్రజల అవసరాల దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి, అక్కడ పనిచేస్తున్న కార్మికుల పరిస్థితులను పరిశీలించారు. మండుతున్న ఎండల్లో కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని గుర్తించి, వారికి టెంటు ఏర్పాటు చేయించారు. గడ్డపారలు, పారలు, తట్టలు వంటి పనికి ఉపయోగపడే సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా కార్మికులు సౌకర్యవంతంగా పనిచేయగలరని, ఎండల నుండి రక్షణ కలుగుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. గ్రామంలో చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి హంసకేతన్, నాయకులు మల్లారెడ్డి,ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి గ్రామపంచాయతీ లో టిబి స్క్రీనింగ్ క్యాంప్

- పీఎం టిబి ముక్త భారత్ కార్యక్రమం నిర్వహణ
- గ్రామంలో టిబి పరీక్షలు -- 80 మందికి స్క్రీనింగ్
- కూసుమంచిలో ఉచిత టిబి వైద్య పరీక్షలు





**ప్రజా దర్బార్ , ఏప్రిల్ 21**దేశాన్ని టిబి వ్యాధి నుంచి పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి టిబి ముక్త భారత్ అభియాన్ 2.0 పి ఎం టి బి ఎం బి ఏ 2.0 కార్యక్రమంలో భాగంగా సోమవారం కూసుమంచి గ్రామపంచాయతీ పరిధిలో టిబి స్క్రీనింగ్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు.గ్రామస్థులకు టిబి వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 12 సంవత్సరాల పైబడిన ప్రతి వ్యక్తికి టిబి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. టిబి లక్షణాలు ఉన్నవారికి కఫం స్పుటమ్ పరీక్షలు చేయగా, లక్షణాలు లేని వారికి పోర్టబుల్ ఎక్స్‌రే యంత్రం ద్వారా ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. దీంతో వ్యాధిని ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించేందుకు వైద్యులు చర్యలు చేపట్టారు.ఈ వైద్య శిబిరంలో మొత్తం 80 మంది ఆరోగ్య పరీక్షలు చేయించుకోగా, అందులో 31 మంది పురుషులు, 49 మంది మహిళలు ఉన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన వైద్యులు డా. సాయి కుమార్, డా. లక్ష్మీ లోహిత ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సూచనలు అందించారు.ఈ కార్యక్రమానికి కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండా కృష్ణవేణి హాజరై వైద్య బృందం చేపడుతున్న సేవలను అభినందించారు. గ్రామ ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీలు , ఏఎన్ఎంలులు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొని గ్రామ ప్రజలకు టిబి వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంలో సహకరించారు. టిబి వ్యాధిని ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా దేశాన్ని టిబి రహితంగా మార్చడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వైద్యులు తెలిపారు.

# గ్రామాలలో ఊపందుకున్న ధాన్యం కొనుగోలు

- మీర్జాపూర్ లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ సంపత్ కుమార్



**హుస్నాబాద్, ఏప్రిల్ 20 (ప్రజాదర్బార్)**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు గ్రామ గ్రామాన సోమవారం ప్రారంభమయ్యాయి.వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు ఇప్పటికే ఆందోళన చెందుతున్న పరిస్థితి గ్రామాలలో కనిపించింది.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని అధికారులు క్షేత్రస్థాయిలో వెంటనే గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి త్వరితగతిన ధాన్యాన్ని సేకరించాలని ఆదేశించడంతో హుస్నాబాద్ మండలంలో దాదాపుగా అన్ని గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు ఇందులో భాగంగా హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామంలో సర్పంచ్ వేల్పుల సంపత్ కుమార్ గ్రామస్తులతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరకు తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధియే నా లక్ష్యం

- స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధ :** శేరిలింగంపల్లి డివిజన్ లో గల కేఎంఆర్ ఎస్టేట్స్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. మొత్తం రూ. 62.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులకు పిఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు ఈ పనులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అత్యవసరం ఉన్న చోట, నిత్యం పొంగుతున్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని అన్నారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తమ ప్రథమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, జీఎం కృష్ణ, డిజీఎం శ్రీహరి, మేనేజర్ సందీప్ కుమార్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కేఎంఆర్ ఎస్టేట్స్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బాబిరెడ్డి, సెక్రటరీ వేణుబాబు, గనస్యం నాగేశ్వరరావు, శ్రీహర్ష, రవికుమార్, పర్వతాలు, సుకుమార్, శ్రీనివాసరావు, గౌతమ్ శ్యామ్, ప్రమోద్, ప్రవీణ్, సుకుమార్, సత్య, అలేఖ్య, అనూష, మౌనిక, లక్ష్మి, ప్రియాంక, మల్లేష్, పవన్, సాయి స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.


# సైదల్ పూర్ గ్రామంలో వడగండ్ల వానతో జొన్న పంటకు భారీ నష్టం



**మోమిన్ పేట ఏప్రిల్ 20 ప్రజా దర్బార్.** మోమిన్ పేట మండల పరిధిలోనిసైదల్ పూర్ గ్రామంలో అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వాన రైతులను తీవ్రంగా నష్టపరిచింది. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ వడగండ్ల వాన కారణంగా సుమారు 10 ఎకరాల జొన్న పంట 2 ఎకరాల మొక్కజొన్న, కూరగాయలు సొరకాయ, బీరకాయ పంటలు పూర్తిగా దెబ్బతిన్నడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు గ్రామానికి చెందిన రైతులు వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, పంట కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో ఈ ప్రకృతి విపత్తు సంభవించడంతో పెద్ద ఎత్తున ఆర్థిక నష్టం వాటిల్లింది. కొంతమంది రైతులు అప్పులు తీసుకుని సాగు చేసిన పంట నాశనం కావడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి చెందిన రైతులు ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఏవో రామకృష్ణారెడ్డి, హెచ్ ఓ అక్షిత రెడ్డి, శ్రీనివాస్ వ్యవసాయ అధికారులు గ్రామానికి వెళ్లి జొన్న పంట, మొక్కజొన్న, సొరకాయ, బీరకాయ పంటల నష్టం పరిశీలించారు నష్టం వాటిల్లిన వివరాలను సేకరించారు. ఈ వివరాలను పై స్థాయి అధికారుల దృష్టికి పంపిస్తామని రైతులకు వివరించారు ఈ ఘటనతో సైదల్ పూర్ గ్రామంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :** శేరిలింగంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నేతలతో కూకట్పల్లిలోని ఎమ్మెల్యే నివాసంలోని కార్యాలయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదని.. కనీసం ప్రజలకి మౌలిక సదుపాయాలు అందించడం కూడా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా నేడు జరగలేదని అన్నారు. కూల్చడం తప్ప నిర్మించడం తెలియని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందరూ కూడా వార్డులు వారీగా తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని ముందుకు వెళ్లాలని, కనీసం ప్రజలకి మంచినీళ్లు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు అందడం లేదని నగరంలో దోమల సమస్య బెడద పెరిగి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు.. ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ నేతలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకునికి పితృవియోగం

- పరామర్శించిన మాజీ ఎంఎల్ సి రాజలింగం



**కొమురవెల్లి ఏప్రిల్ 20(ప్రజాదర్బార్)** :కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ముత్యం నర్సింహాలు కుటుంబాన్ని నాగపూరి రాజలింగం సోమవారం పరామర్శించారు. వారి తండ్రి ముత్యం బాలమల్లు అనారోగ్యంతో మృతిచేందాడు స్థానికుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న నాగపూరి రాజలింగం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.ముత్యం ఆంజనేయులు, ముత్యం యాదగిరి వడ్లకొండ ఆంజనేయులు ముత్యం మహేష్ తదితరులు ఆయన వెంట వున్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39
Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com